నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 26-9-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక:46 పేజీలు: 4 వెల: రూ.1/-

దివికేగిన గాన గంధర్వుడు

ఆగిన మన తెలుగు అమరస్వరం
మూగబోయిన గాన గంధర్వం
కరోనా విసిరిన పంజాకు పోరాడి ఓడిన ఎస్పీ
ఎందరినో మింగి...బాలునూ వదలని కరోనా
ఎంజిఎం ఆస్పత్రిలో నెలన్నరగా మృత్యువుతో పోరాటం
మధ్యాహ్నం 1.04కు అమరులైనట్లు ప్రకటించిన తనయుడు చరణ్
శోకతప్తంలో మునిగిన భారతావని
-పలువురు ప్రముఖుల సంతాపం

చెన్నై,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): గానగంధర్వుడు తన గంధర్వ లోకాన్ని వెతుక్కుంటే వెళ్లాడు. శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న మనకికి లేరు. చైనా విషంతో విసరిన కరోనా పంజా ఆ మహానుభావుడిని మనకు లేకుండా చేసింది. ఎందరో ప్రముఖులను మింగిన కరోనా చివరకు మన అభిమాన గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యాన్ని బలితీసుకుంది. సుదీర్ఘంగా కరోనాతో పోరాడిన మన బాలు..శుక్రవారం మధ్యాహ్నం 1.04 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తను తనయుడు ఎస్పీ చరణ్ ప్రకటించారు.

మృత్యువుతో పోరాడిన ఆ అమర స్వరం ఆగింది.. సుమధుర గానం మూగబోయింది. ఎన్నో వేల సినీ గీతాలను ఆలపించిన అద్భుత గానగంధర్వుడు మన ఎస్పీ అస్తమించారు. తీయతీయని రాగాలతో.. తేనలూరించే తెలుగు పాటలతో అనేక భారతీయ భాషల్లో పాటలను పాడిన ఎస్పీ బాలు ఇక లేరు. మృదుమధురమైన తన స్వరంతో ... ప్రేక్షకులను ముగ్ధమనోహరుల్ని చేసిన ప్రఖ్యాత గాయకుడు ఇక లేరన్న విషయం యావత్ దేశానికి ఓ తీరని విషాదాన్ని మిగిల్చింది. సర్వరసాలను తన గాత్రంలో వినిపించిన స్వరపిపాసి ఎస్పీ ఈ లోకాన్ని వీడి వెళ్లారు. ఆయన మృతికి ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ప్రముఖ నేపథ్య గాయకులు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం చెన్నైలోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు గురువారం ప్రకటించిన ఎంజీఎం వైద్యులు.. ఆయన తుది శ్వాస విడిచినట్లు శుక్రవారం వెల్లడించారు. కరోనాతో ఆసుపత్రిలో చేరిన ఎస్పీబీ ఇటీవల కరోనా నుంచి కోలుకున్నారు. అయితే.. ఇతర అనారోగ్య కారణాలు తిరగబెట్టడంతో ఆరోగ్యం మరింత క్షీణించింది. ఆగస్ట్ 5న ఆయన చెన్నైలోని ఎంజీఎం హెల్త్‌కేర్‌లో చేరారు. కరోనాతో పోరాడుతూ కోలుకున్నట్లు కనిపించిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం(74) తుదిశ్వాస విడిచారు. ఆగస్ట్ 5న చెన్నైలోని ఎంజీఎం ఆసుపత్రిలో చేరిన బాలు గత 50 రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కీలక అవయవాలపై కరోనా ప్రభావం చూపడంతో శ్వాస సమస్యలు ఎదుర్కొన్న బాలుకు వెంటిలేటర్‌తో పాటు ఎక్మో సపోర్ట్ కూడా అందించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించడంతో మధ్యాహ్నం 1.04ని.లకు బాలు తిరిగి రాని లోకాలకు వెళ్ళారు. ఆయన మృతి సంగీత ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. దేశ వ్యాప్తంగా సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ప్రముఖ నేపథ్య గాయకుడు, పద్మభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పూర్తి పేరు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం. అభిమానులు ఆయనను ముద్దుగా బాలు అని పిలుచుకుంటారు. నెల్లూరు జిల్లాలోని కోనేటమ్మపేట గ్రామంలో ఒక సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబములో జన్మించిన బాలు ప్రపంచ ప్రఖ్యాత గాయకుడిగా పేరు సంపాదించారు. దేశ విదేశాలలో అనేక సంగీత కచేరీలు చేస్తూ సంగీత ప్రియులని ఎంతగానో పరవశింపజేశారు. నేపథ్య గాయకుడిగా, సంగీత దర్శకుడిగా, నటుడిగా అలరించిన బాలసుబ్రహ్మణ్యం తెలుగు, తమిళ, కన్నడ, హిందీ లాంటి భాషల్లో సుమారు 40 వేలకుపైగా పాటలు పాడాడు. తండ్రి హరికథా కళాకారుడు కావడంతో బాలుకు చిన్నప్పటి నుంచే సంగీతం మీద ఆసక్తి ఏర్పడింది.

తండ్రి కోరిక మేరకు మద్రాసులో ఇంజనీరింగ్ కోర్సులో చేరాడు. ఒకవైపు చదువు కొనసాగిస్తూ పలు వేదికలపై ప్రదర్శనలు ఇచ్చారు. 1966లో పద్మనాభం నిర్మించిన శ్రీ శ్రీ మర్యాద రామన్న చిత్రంతో సినీ గాయకుడిగా ఆయన ప్రస్థానం ప్రారంభమైంది. కెరీర్ ప్రారంభంలో తెలుగు, తమిళ భాషలలో ఎక్కువగా పాటలు పాడిన ఆయన తర్వాత దాదాపు 14 భాషలలో తన గాత్రంతో అలరించారు. బాలులో గొప్పదనం ఎంటంటే చాలా మంది నటులకు , వారి హావభావాలకు, నటనా శైలికి అనుగుణంగా పాటలు పాడేవాడు. ఇక నటుడిగాను కొన్ని అతిథి పాత్రలు పోషించారు భాలు. ప్రేమ (1989), ప్రేమికుడు (1994), పవిత్రబంధం (1996), ఆరో ప్రాణం (1997), రక్షకుడు (1997), దీర్ఘ సుమంగళీ భవ (1998) మొదలైనవి ఆయన నటించిన కొన్ని సినిమాలు. సినీ పరిశ్రమకు ఇండస్ట్రీకి చెందిన స్టార్ హీరోలు కమల్ హాసన్, రజనీకాంత్, సల్మాన్ ఖాన్, విష్ణువర్ధన్, జెమిని గణెశిశన్, గిరీష్ కర్నాడ్, అర్జున్, నగేష్, రఘువరన్ లాంటి వాళ్ళకి గాత్ర దానం చేసి అందరి మెప్పు పొందారు బాలు. బాలు సోదరి ఎస్. పి. శైలజ కూడా సినీ నేపథ్య గాయని. ఈమె సోదరునితో కలిసి పలు చిత్రాల్లో పాటలు పాడింది. నటుడు శుభలేఖ సుధాకర్‌ను శైలజ వివాహమాడిన విషయం తెలిసిందే. సినీ రంగంలోనే కాక టెలివిజన్ రంగంలోను బాలు తన ఖ్యాతిని చాటారు. పాడుతా తీయగా అనే టీవీ షోని కొన్ని దశాబ్దాల పాటు సక్సెస్ ఫుల్‌గా నడుపుతూ వచ్చిన ఆయన ఈ షో ద్వారా ఎంతో మంది నూతన గాయనీ గాయకులని పరిచయం చేశారు. 1996లో మొదలైన ఈ కార్యక్రమం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇక అనేక దేశాలలో తన బృందంతో కన్సర్ట్స్ నిర్వహించి సంగీత ప్రియులని అలరించజేశారు. పాడాలని వుంది, ఎన్నోడు పొట్టు పాడుంగళ్(జయ టీవీ), ఎదెతుంబి హాడువెను (కన్నడ ఈ టీవీ), వానందబాది(కలైన్జర్ టీవీ), ఎందరో మహానుభావులు(జెమినీ)వంటి కార్యక్రమాలతో బుల్లితెరపై సంగీత కార్యక్రమాలు నిర్వహించారు .

పద్మశ్రీ,పద్మ భూషణ్ పురస్కారాలు

భారతదేశ కేంద్రప్రభుత్వం నుండి 2001 లో పద్మశ్రీ పురస్కారాన్ని, 2011 లో పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు బాలు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి 25 సార్లు వివిధ విభాగాల్లో నంది పురస్కారం అందుకున్నాడు. ఇంకా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రప్రభుత్వాల నుంచి కూడా పలు పురస్కారాలు అందుకున్నాడు. 2012 లో ఆయన నటించిన మిథునం సినిమాకు గాను నంది ప్రత్యేక బహుమతి లభించింది. బాలుకు భార్య సావిత్రి, పిల్లలు పల్లవి, ఎస్.పి.చరణ్ ఉన్నారు. ఎస్.పి. చరణ్ కొన్ని సినిమాల్లో పాటలు పాడి, తర్వాత సినీ నిర్మాతగా కూడా మారాడు. గాయకుడిగానే కాకుండా.. సంగీత దర్శకుడిగా, నటుడిగా, టి.వి వ్యాఖ్యాతగా, డబ్బింగ్ ఆర్టిస్ట్ గా, నిర్మాతగా.. ఇలా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించిన బాలు ఇక లేరనే వార్త ప్రతి ఒక్కరిని ఎంతగానో కలిచి వేస్తుంది.

కరోనాపై పాటపాడి ఓడారు

గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆరోగ్యంగా తిరిగి రావాలని ఎన్నో కోట్ల మంది ప్రార్థనలు చేస్తున్నారు. సామాన్యులతో పాటు సినీ ప్రముఖులు కూడా బాలు ఆరోగ్యాన్ని కాంక్షిస్తున్నారు. సంగీత దర్శకుడు తమన్ తాజాగా ఓ అరుదైన వీడియోను ట్విటర్ ద్వారా పంచుకున్నాడు. లాక్‌డౌన్‌కు ముందు తీసిన వీడియో అది. ఆ వీడియోలో బాలు, కోటి, మణిశర్మ, శివమణి, తమన్ తదితరులు ఉన్నారు. 'లాక్‌డౌన్‌కు ముందు మార్చిలో నా మామ బాలసుబ్రహ్మణ్యంగారితో కలిసి ఉన్న వీడియో. ఇప్పుడు ఈ వీడియో చూస్తుంటే నాకు కన్నీరు ఆగడం లేదు. మామా.. దయచేసి ఆరోగ్యంగా తిరిగి రండి. బాలుగారి కోసం ప్రార్థన చేద్దాం. నాకు మీ అందరి మద్దతు కావాలని తమన్ పేర్కొన్నారు.

గాన గంధర్వుడు బాలు మృతి తీరని లోటు

మరణవార్త షాక్‌కు గురి చేసిందన్న గవర్నర్ తమిళసై

హైదరాబాద్,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): ప్రఖ్యాత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం మృతి వార్త తన హృదయాన్ని కలిచి వేసిందని గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ అన్నారు. ఆయన మృతి చెందారని తెలిసి తీవ్ర షాక్‌కు గురైనట్టు తెలిపారు. గాయకుడిగా, సంగీతకర్తగా, నటుడిగా ఆయన ఎంతో ప్రతిభను కనబర్చారని పేర్కొన్నారు. లక్షలాది మంది సంగీత ప్రియులను ఎస్పీబాలు గానంతో అలరించారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆయనకు ఎంతో మంది అభిమానులున్నారని తెలిపారు. దశాబ్దాలుగా సంగీత ప్రపంచానికి ఆయన సేవలు అందించారని అన్నారు. దాదాపు 40వేల పాటలను వివిధ భాషల్లోపాడి ప్రజల్ని అలరించారని తెలిపారు. ప్రజల గుండెల్లో బాలు, ఆయన పాటు చిరస్థాయిగా నిలిచి ఉంటాయని అన్నారు. ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం మృతి జాతికి ముఖ్యంగా సంగీత ప్రపంచానికి తీరని లోటని గవర్నర్ పేర్కొన్నారు. ఈసందర్భంగా గవర్నర్ తమిళిసై బాలు కుటుంబానికి, ఆయన అభిమానులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించారు.

రైతులను తప్పుదోవ పట్టిస్తున్న విపక్షాలు

రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ చట్టాలు
పదికోట్ల మంది రైతులకు లక్షకోట్లకు పైగా బదిలీ చేశాం
గత సంస్కరణలు రైతులను దగా చేశాయి
పండిట్ దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా ప్రధాని సందేశం

న్యూఢిల్లీ,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): దేశం కోసం, జాతి కోసం దీనదయాళ్ ఉపాధ్యాయ చేసిన సేవ నేటి తరానికి ఎంతో ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. ఆయన చూపిన మార్గం ప్రతి బీజేపీ కార్యకర్తకు మనో విశ్వాసాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. బీజేపీ సిద్ధాంత కర్త దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని మోదీ శుక్రవారం ప్రసంగించారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో రైతులను బ్యాంకులకు అనుసంధానించే పక్రియను వేగవంతం చేశామని, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద పది కోట్ల మంది రైతులకు ఒక లక్ష కోట్లకు పైగా బదిలీ చేశామని తెలిపారు. దేశంలోని రైతులకు 'కిసాన్ క్రెడిట్ కార్డ్' అందజేయడమే లక్ష్యంగా సాగుతున్నామని, దీంతో రైతులకు సులభ పక్రియలో రుణాలు దొరికే అవకాశం ఉందని తెలిపారు. గత ప్రభుత్వాలు రైతులకు, కార్మికులకు ఎప్పటికీ అర్థం కాని వాగ్దానాలను చేశాయని, క్లిష్టమైన చట్టాలను కూడా చేశాయని విమర్శించారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితులను మార్చడానికి ప్రయత్నిస్తున్నామని, రైతుల క్షేమం దృష్ట్యా విప్లవాత్మక మైన మార్పులను తెస్తున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం పొందిన తర్వాత రైతులు, కార్మికుల పేరిట అనేక నినాదాలను తీసుకొచ్చారని, మేనిఫెస్టోలను కూడా రూపొందించారని, అయితే వాటిని అమలు చేయడంలో మాత్రం పూర్తి నిర్లక్ష్యం వహించారని, అమలుకు వచ్చే సమయానికి ఆ చట్టాలు పనికిరావన్న రీతిలో ఉన్నాయని నిరూపితమయ్యాయని ప్రధాని ఎద్దేవా చేశారు. తాజాగా కేంద్రం తీసుకొచ్చిన మూడు చట్టాలపై ప్రతిపక్షాలు లేనిపోని తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నాయని, వారి స్వలాభం కోసం రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రతి బీజేపీ కార్యకర్త క్షేత్ర స్థాయిలో అందరికీ అర్థమయ్యేలా వివరించాలని మోదీ పిలుపునిచ్చారు. కొత్తగా తీసుకొచ్చిన వ్యవసాయ బిల్లులను అందరికీ అర్థమయ్యే రీతిలో, సులభంగా వాటి ప్రాధమ్యాలను వివరించాలని ఆయన సూచించారు. కొత్త బిల్లులు రైతుల జీవితాలను కచ్చితంగా మారుస్తాయని మోదీ పునరుద్ఘాటించారు. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 30 శాతం మంది కార్మికులు మాత్రమే కనీస వేతన హామీ పథకం పరిధిలోకి వచ్చారని, కొత్త కార్మిక చట్టాలతో కార్మికులందరూ కనీస వేతన హామీ పథకం పరిధిలోకి వస్తారని ఆయన తెలిపారు. ఈ పథకం అసంఘటిత రంగంలోని కార్మికులందరికీ వర్తిస్తుందని మోదీ పేర్కొన్నారు. భారత్‌ను ఉత్తమ దేశంగా,ఉత్తమ సమాజంగా తీర్చిదిద్దేందుకు పండిట్ దీన్ దయాళ్ ఎంతో చేశారన్నారు. రైతుల సంక్షేమం కోసమే సంస్కరణలు చేపట్టామన్నారు. బ్యాంకులతో అనుసంధానమయ్యే రీతిలో రైతులను తీర్చిదిద్దామని అన్నారు. రైతులకు కిసాన్ కార్డులు ఇవ్వాలని ఆలోచిస్తున్నామని, దీని ద్వారా రైతులు ఈజీగా రుణాలు పొందవచ్చు అని ప్రధాని మోదీ తెలిపారు.

బాలు మృతి సంగీత అభిమానులకు తీరని లోటు : కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 25: మహోన్నత గాయకుడు బాల సుబ్రహ్మణ్యం మృతి అటు సినీ ప్రపంచానికి, ఇటు సంగీత అభిమానులకు తీరని లోటు అని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. వేల పాటల ద్వారా ప్రజల మనుసుల్లో ఆయన సుస్థిరంగా నిలుస్తారు అని కేటీఆర్ పేర్కొన్నారు. బాలు కుటుంబ సభ్యులకు మంత్రి కేటీఆర్ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.బాలసుబ్రహ్మణ్యం మృతి పట్ల మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, గంగుల కమలాకర్, జగదీశ్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్‌తో పాటు పలువురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు సంతాపం తెలిపారు.

అసోం మాజీ సిఎం గొగోయ్ పరిస్థితి విషమం

-ఐసియూకి తరలించి చికిత్స

గువాహటి,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): కొవిడ్-19 కారణంగా ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురైన అసోం మాజీ ముఖ్యమంత్రి తరుణ్ గొగోయ్ ఆరోగ్యం మరింత విషమించింది. దీంతో ఆయనను గువాహటి మెడికల్ కాలేజ్ ఆస్పత్రి (జీఎంసీహెచ్)లోని ఐసీయూకి తరలించి చికిత్స అందిస్తున్నారు. 85 ఏళ్ల తరుణ్ గొగోయ్‌కి కరోనా పాజిటివ్ ఉన్నట్టు గత నెల 25న గుర్తించగా.. ఆ మరుసటి రోజే జీఎంసీహెచ్‌కి తరలించారు. ప్రస్తుతం జీఎంసీహెచ్ పల్మనరీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ జోగేశ్ శర్మ నేతృత్వంలోని 9 మంది వైద్యుల బృందం తరుణ గొగోయ్‌కి చికిత్స అందిస్తోంది. కాగా ఈ నెల మొదట్లో ఆక్సిజన్ స్థాయిలు ఒక్కసారిగా పడిపోయి ఆయన ఆరోగ్య విషమించడంతో ఎ÷-లాస్మా థెరపీ అందించారు. 2016లో అసోంలో బీజేపీ అధికారంలోకి రాకముందు తరుణ్ గొగోయ్ 15 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా సేవలు అందించారు.

హేమంత్ హత్య కేసులో 12మంది అరెస్ట్

సమాచారం అందగానే స్పందించామన్న పోలీసులు
పోలీసుల అదుపులో అవంతిక తండ్రి, మేనమామ తదితరులు

హైదరాబాద్,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): హేమంత్ హత్యకేసులో 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు. అవంతి తండ్రి,మేనమామ సహా 12మందిని అదుపులోకి తీసుకున్నామని హేమంత్ హత్యపై గచ్చిబౌలి సీఐ అన్నారు.గురువారం సాయంత్రం 4 గంటలకు హేమంత్, అవంతిని తీసుకెళ్లారని వెల్లడించారు. హేమంత్ తండ్రి 100కు డయల్ చేశారన్నారు. పెట్రోలింగ్ వాహనం వెళ్లేసరికి అక్కడ అవంతి లేదన్నారు. తమకు సాయంత్రం 6:30 గంటలకు అవంతి ఫిర్యాదు చేసిందని గచ్చిబౌలి సీఐ తెలిపారు. అవంతి ఫిర్యాదు చేసేసరికే హేమంత్‌ను చంపేశారన్నారు. ఈ హత్య కేసులో పోలీసుల అలసత్వం ఏమీ లేదన్నారు. హత్యకు అవంతి తండ్రి ధర్మారెడ్డి, బంధువులదే బాధ్యత అన్నారు. ఒకరిద్దరు మాత్రమే బయటి వారున్నారని గచ్చిబౌలి సీఐ తెలిపారు. హేమంత్, అవంతి ఇటీవలే ప్రేమ వివాహం చేసుకున్నారు. నాలుగు నేలల క్రితం హేమంత్, అవంతిక ప్రేమ పెళ్లి చేసుకుని, గచ్చిబౌలి టీఎన్జీఓ కాలనీ నివాసం ఉంటున్నారని తెలిపారు. మాట్లాడాలంటూ అవంతిక కుంటుంబ సభ్యులు గచ్చిబౌలిలోని హేమంత్ నివాసానికి వచ్చారని మాదాపూర్ డీసీపీ వెంకటేశ్వర్లు చెప్పారు. వారిని కారులో తీసుకువెళుతుండగా అనుమానం రావడంతో తప్పించుకునేందుకు అవంతిక, హేమంత్ ప్రయత్నించారని, కారులో నుంచి దూకిన అవంతిక అత్తమామలకు ఫోన్ చేసిందన్నారు. అవంతిక మేనమామ మరికొందరు కలిసి హేమంత్‌ను మరో కారులో తీసుకొని వెళ్లారని హేమంత్ తల్లిదండ్రులు చందానగర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వేంటనే అప్రమత్తమయ్యామన్నారు. గోపన్‌పల్లిలో తోమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. అర్ధరాత్రి అవంతిక మేనమామ యుగంధర్ రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించగా హేమంత్‌ను సంగారెడ్డిలో హత్య చేసి పడేసిన్నట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. మొత్తం 12 మందిని అదుపులోకి తీసుకున్నామని, మరొకరు పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలిస్తున్నామని డీసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు.

గానగంధర్వుడు బాలు మృతికి రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

భారత సంగీతం ఓ గొప్ప స్వరాన్ని కోల్పోయిందన్న కోవింద్
దశాబ్దాలుగా బాలు స్వరం ఇంటింటా మోగిందన్న మోడీ
దేశం గర్వించదగ్గ గాయకుడని శ్లాఘించిన వెంకయ్య
బాలు స్వరం నిత్యనూతనం అంటూ రాహుల్ ట్వీట్

న్యూఢిల్లీ,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం మృతిపట్ల రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. బాలు కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భారత సంగీతం ఓ గొప్ప స్వరాన్ని కోల్పోయిందని రాష్ట్రపతి అన్నారు. పాటల చంద్రుడిగా ఎస్పీ బాలు అనేక పురస్కారాలు అందుకున్నారని కోవింద్ పేర్కొన్నారు. మన సాంస్కృతిక ప్రపంచానికి బాలు మరణం పూడ్చలేని లోటు అని మోదీ పేర్కొన్నారు. బాలు స్వరం దశాబ్దాలుగా దేశంలో ఇంటింటా అలరించింది అని ప్రధాని తెలిపారు. దేశవ్యాప్తంగా బాలసుబ్రహ్మణ్యం పేరు తెలియని ఇల్లు లేదని, ఇంటింటా ఆయన పేరు మారుమోగుతుండేదని ప్రధాని తన సంతాప సందేశంలో గుర్తుచేసుకున్నారు. ఆయన గాత్ర మాధుర్యం, సంగీతం దశాబ్దాలుగా ప్రజలను ఉర్రూతలూగిస్తూనే ఉందని అన్నారు. ఎస్‌పీబీ లేని లోటు ఆయన కుటుంబ సభ్యులను ఎంత ఆవేదనకు గురిచేస్తుందో తలుచుకుంటే ఆవేదన కలుగుతోందన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులు గుండె నిబ్బరం చేసుకోవాలని, బాలు ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని మోదీ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. భారత దేశం గర్వించదగ్గ గాయకుడిగా పేరు పొందిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం మృతి తనను తీవ్రంగా కలిచి వేసిందని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ప్రముఖ గాయకుడిగా ఐదున్నర దశాబ్దాల పాటు తన అద్భుత గానంతో ప్రజలను అలరింప చేశారని ఉపరాష్ట్రపతి ట్వీట్ చేశారు. పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం అనారోగ్య కారణాలతో పరమపదించడం తనకు దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. బాలు కరోనా బారినపడి ఎంజీఎం ఆసుపత్రిలో చేరారని తెలిసినప్పటి నుంచి వైద్యులతో రోజూ మాట్లాడి ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితిని వాకబు చేస్తూవచ్చానన్నారు. ఆయన కుమారుడితో మాట్లాడి కావాల్సిన సలహాలు ఇస్తూ వైద్యులకు సూచనలు చేస్తుండే వాడినన్నారు. బాలు కోలుకున్నారని భావిస్తున్న తరుణంలో ఇలా జరగడం విచారకరమన్నారు. వివిధ భారతీయ భాషల్లో ఎన్నో పాటలకు ప్రాణం పోసిన బాలు ఈటీవీలో పాడుతా తీయగా కార్యక్రమం ద్వారా వేలాది యువ గళాల్ని వెలుగులోకి తీసుకు వచ్చారని అన్నారు. గాన గంధర్వుడైన ఎస్పీబాలు మా ఊరివాడైనందుకు చిన్నప్పటి నుంచి చాలా పరిచయముంది. ఆయన కోలుకుంటున్నారని రోజూ కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడుతున్నారని తెలిసి సంతోషిస్తుండగాన ఇలా జరగడం బాధాకరం. ఆయన ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు , అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాన గాంధర్వుడు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం మృతిపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సంతాపం ప్రకటించారు. ఎస్పీ బాలు కుటుంబీకులకు, స్నేహితులకు నా హృదయ పూర్వక సంతాపం ప్రకటిస్తున్నాను. అతని పాటలు అనేక భాషలలో మిలియన్ల హృదయాలను తాకాయి. అతని స్వరం మాత్రం మార్మోగుతూనే ఉంటుందని రాహుల్ గాంధీ ట్విట్టర్ వేదికగా అన్నారు.

హీరోల గొంతులకు అనుగుణంగా పాటలు పాడడం బాలు స్పెషల్

అనుకరణను పాటల్లో ప్రతిబింబించిన అమర గాయకుడు
ఆయన గొంతు నుంచి అలవోకగా జాలువారిన పాటలు
బాలు మృతితో ప్రతి ఇంటా అలముకున్న విషాదం

చెన్నై,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం..తెలుగు సినిమా గీతాలకు దొరికిన ఒకానొక ఆణిముత్యం. విషాద పాటలైనా, ప్రేమ గీతాలైనా, మాస్ బీట్స్ అయినా.. సందేశాత్మకాలైనా.. ప్రతీది ఆయననోట అలవోకగా జాలు వారుతాయి. ఘంటసాల తరువాత ఆ స్థాయి పేరు ప్రఖ్యాతలు పొందిన ఏకైక గాయకుడు. హీరోల వాయిస్ తగినట్లు పాడడం ఆయన స్పెషల్. చాలామంది నటులకు వారి హావభావలకు, నటనా శైలులకు అనుగుణంగా అతను పాటలు పాడి ప్రాణం పోశారు. ఘంటసాల మరణం తర్వాత తెలుగు సినిమా పాటలకు ఎస్పీ బాలుయే పెద్ద దిక్కయ్యారు. తన గాత్రంతో పాత్రలకు ప్రాణం పోశాడు. ముఖ్యంగా బాలు సినీ జీవితం 'శంకరాభరణం' సినిమాతో పూర్తిగా మారిపోయింది. అప్పటివరకు మాస్ గీతాలకే పరిమితం అయిన బాలు.. ఈ సినిమాలో క్లాసికల్ పాటలను సైతం అద్భుతంగా పాడగలనని విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్నాడు. ఈ చిత్రానికి బాలు తొలిసారి జాతీయ స్థాయిలో ఉత్తమ గాయకుడిగా అవార్డు అందుకున్నాడు. గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం (74) కన్నుమూయడంతో చిత్ర పరిశ్రమతో పాటు..సామాన్య ప్రజలకు కూడా దిగ్భ్రాంతికి గురయ్యారు. తమ బాలు ఇక లేరన్న వార్త ప్రపంచమంతా దావానలంలా వ్యాప్తి చెందడంతో ప్రతి ఇల్లూ శోకసంద్రంలో మునిగింది. గురువారం రాత్రి నుంచి శ్వాస తీసుకోవడానికి తీవ్రంగా ఇబ్బంది పడ్డ ఆయన శుక్రవారం మధ్యాహ్నం వెంటిలేటర్‌పైనే తుది శ్వాస విడిచారు. త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో వస్తాడనుకున్న అభిమానులను శోకసంద్రంలో ముంచేసి తిరిగి రాని లోకాలకు బాలు వెళ్లిపోయారు. బాలు 1.04 నిమిషాలకు మరణించినట్లు ఆయన కుమారుడు చరణ్ మీడియా ముందు స్వయంగా ధృవీకరించారు. ఎస్పీ బాలుకు కరోనా పాజిటివ్ అని తేలడంతో ఆగస్టు 5న చెన్నైలోని ఎంజీఎం ఆస్పత్రిలో చేరారు. 50 రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స తీసుకుంటున్న ఆయన మృతి చెందడం పట్ల దక్షిణాది చిత్ర పరిశ్రమ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో పలువురు సెలబ్రిటీలు ఆయనకు అశ్రు నివాళులు అర్పిస్తున్నారు. ఇంజనీర్ కావాలని కలలు కని గాయకుడయ్యారు. సావిత్రిని వివాహం చేసుకున్న ఆయనకు చరణ్, పల్లవి అని ఇద్దరు పిల్లలు ఉన్నారు. శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న(1966) చిత్రంలోతొలిసారి పాట పాడారు. శంకరాభరణం, సాగరసంగమం లాంటి తెలుగు చిత్రాలే కాకుండా 'ఏక్ దుజే కేలియే' లాంటి హిందీ చిత్రాలకు బాలు పాడిన పాటలు దేశమంతా ఉర్రూతలూగిం చాయి. నాలుగు దశాబ్దాలకు పైగా సాగినసినీ ప్రస్థానంలో నలభై వేల పైచిలుకు పాటలు పాడి గిన్నిస్ రికార్డును సాధించారు. తెలుగు, తమిళమే కాకుండా కన్నడంలోనూ ఆయన పాడిన పాటకు ఎన్నో జాతీయ పురస్కారాలు లభించాయి. కమల్ హాసన్, రజనీకాంత్, సల్మాన్ ఖాన్, జెమిని గణెశిషన్ వంటి పలువురు హీరోలకు గాత్రదానం కూడా చేశారు. గాన మాధుర్యంతోనే కాదు, నటనతోనూ బాలు ప్రేక్షకులను కట్టిపడేశారు. 1969లో పెళ్ళంటే నూరేళ్ళ పంట అనే చిత్రంలో మొదటిసారి నటుడిగా కనిపించారు. తమిళ 'కేలడి కన్మణి'లో కథానాయకుడి పాత్ర పోషించారు. ఈ సినిమా తెలుగులో ఓ పాప లాలీ పేరుతో అనువాదం అయింది. తర్వాత పవిత్ర బంధం, దేవుళ్లు

నేటినిజం
శనివారం 26-9-2020

కప్పల తక్కెడలా కరోనా లెక్కలు

కరోనాపై నేటికీ సరైన లెక్కలు లేవు. సరైన రికార్డులులేవు. ప్రజల్లో ఎంతమందికి కరోనా సోకిందో తెలియదు. కరోనా టెస్టులు ఉచితంగా అందించి ఉంటే ప్రజలంతా క్యూ కట్టేవారు. వారిలో ఎంతమందికి పాజిటివ్ ఉందో తెలిసేది. కానీ కేంద్ర రాష్ట్రాలు అలాంటి చర్యలు తీసుకోవడం లేదు. రెండోదశ విజృంభణ మొదలయ్యిందని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. రాజకీయ ప్రముఖులు అనేకులు కరోనాతో టపా కట్టేస్తున్నారు. ఈ దశలో ఇక సామాన్యుల సంగతి సరేసరి. లెక్కలు సక్రమంగా చెప్పకుండా ..దాచుకోవడం ద్వారా కరోనా మరణాల రేటు తగ్గిందని ప్రకటించుకోవడం ఆత్మహత్యా సదృశ్యం కాక మరోటి కాదు. కప్పెల తక్కెడలా కేంద్ర రాష్ట్రాలు లెక్కలు చెబుతుంటే ప్రజలు,మేధావులు, విజ్ఞులు మౌనం దాల్చడం మినహా చేసేదేమీ లేదు. కరోనా విలయం తాండవిస్తుంటే జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయి. ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీని విస్మరించాయి. వారికి కొమ్ము కాస్తున్న ప్రభుత్వాలు ప్రజలను జలగాల్లా పీల్చిన అనేక సంఘటనలపై ఒక్క చర్య కూడా తీసుకో లేని అసమర్థులు రాజ్యమేలుతున్నారు. మృతుల సంఖ్య 90వేలు దాటిపోగా రోజుకు 90 వేలమంది కొత్తగా వైరస్‌కు గురవుతున్న పరిస్థితి నెలకొంది. అమెరికా బ్రెజిల్ తర్వాత భారత దేశమే మూడో స్థానంలో వుంది. రోజువారి పాజిటివ్ కేసుల్లో ప్రపంచం లోనే ప్రథమ స్థానంలో వుంది. మనం అమెరికాను దాటిపోయే రోజు కూడా ఎంతోదూరం లేదంటున్నారు. పరీక్షలు తక్కువగా జరపడం, జనన మరణాల నమోదు ఖచ్చితంగా లేకపోవడంతో పాటు రికవరీ రేటు లెక్కించే విధానం కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యుహెచ్‌వో చెప్పిన దానికి భిన్నంగా వుండటం వలన ఇలాటి అభిప్రాయం చెప్పడానికి అవకాశం ఏర్పడుతున్నదని నిపుణులు అంటున్నారు. దేశంలో కరోనా వ్యాధిగ్రస్తులు మరణాల సంఖ్య 1.67 శాతం మాత్రమేనని చెప్పడం అశాస్త్రీయమైంది. మరణాల సంఖ్యను కోలుకున్నవారి సంఖ్యతో భాగించడం ద్వారా రికవరీ రేటు లెక్క కట్టాలని, కనీసం పరిష్కారమైన కేసుతో విభజించాలని డబ్ల్యుహెచ్‌వో చెబుతున్నది. కాని మనం మాత్రం మొత్తం కేసు సంఖ్యతో మరణాలను భాగించి రికవరీ రేటు లెక్క కడుతున్నాం, అయినా ప్రతి 30, 35 రోజుకొకసారి పాజిటివ్ కేసుల సంఖ్య రెట్టింపు అవుతున్న పరిస్థితి. ఈ విదంగా చూస్తే అక్టోబర్ చివరకు మరో 80వేల మరణాలు సంభవించవచ్చు. ప్రపంచంలోనే అత్యంత కఠోరమైన లాక్‌డౌన్ విధించి 130 కోట్ల పైగాజనాభాను ఆంక్షలలో బంధించినా కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టడంలో భారత దేశం దారుణంగా విఫమైందని వాస్తవాలు చెబుతున్నాయి. పార్లమెంటు సమావేశాల్లో ఆరోగ్య మంత్రి హర్షవర్ధన్ మాట్లాడుతూ లాక్‌డౌన్ ద్వారా మరో30క్షమందిని కరోనా బారిన పడకుండా కాపాడామని... మరణాలు కూడా మరో 30,40వేలు పెరగకుండా నిరోధించామని ప్రకటించారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. దీనికి శాస్త్రీయత ఏంటన్నది చెప్పడం లేదు. ప్రపంచంలో చాలా దేశాలో కోవిడ్ 19 మలి దశ మొదవుతుందని సన్నద్ధమవుతుంటే మనదేశం ఇంకా మొదటి దశ విజృంభణలోనే వుంది. లాక్‌డౌన్ వలన అన్ని దేశాలో వైరస్ వ్యాప్తి అరికట్టబడితే మన దేశంలో మాత్రం ఆ తర్వాత మరింత పెరిగింది. భారత ప్రజారోగ్యసంస్థ, అంటువ్యాధుల సామాజిక వ్యాధుల నివారణ సంస్థ, వ్యాధి నిరోధక సంస్త కూడా దేశంలో పరిస్తితి పట్ల ఆందోళన వెలిబుచ్చుతూ మే నెలాఖరులోనే సంయుక్త ప్రకటన చేశాయి. కేంద్రం నియమించిన టాస్క్ ఫోర్స్ కూడా అదే చెప్పింది. అయినా తర్వాత కూడా కేంద్రం చాలా రాష్ట్రాలు తీరు మార్చుకోలేదు. ప్రతి పదిక్షల మందికి 3328మందికి మాత్రమే పాజిటివ్ వస్తున్నదనీ 55మరణాలు నమోదవుతున్నాయని ఆరోగ్య మంత్రి చెప్పిన లెక్క కూడా సమగ్రమైనవి కావు. అదే నిజమైతే అంత వేగంగా రెట్టింపు రేటు వుండేది

కాదు. కోవిడ్ బారిన పడిన 200 దేశాలను తీసుకుంటే నివారణలో చికిత్సలో భారత దేశం 129 వస్థానంలో వుంది. కనుక ఉపేక్షకు ఎంతమాత్రం అవకాశం లేదు. అన్నిటినీ మించి దేశంలో మరణాల రేటు కన్నా కోలుకున్న వారి సంఖ్య లేదా రికవరీ రేటు ప్రపంచంలోనే ఎక్కువగా వుందని చెబుతున్నారు. ఇవన్న వాస్తవ విరుద్దంగా వున్నాయని ఆరోగ్యరంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత దేశ జనాభాలో యువత శాతం అధికంగా వున్నందున లెక్కు కొంత తక్కువగా కనిపించవచ్చు ఈ దేశంలో సగటు మధ్యంతర వయస్సు 26.8 సంవత్సరాలు కాగా ఇటలీలో అది 43 ఏళ్లపైన వుంటుంది. యువ జనాభా ఇంత ఎక్కువ వున్నా కేసు రెట్టింపు రేటయ్యే వేగం ఆందోళనకరంగానే వుంది. ఈ పరిస్థితుల్లో వీటిని ఎలా అరికట్టానే విధానపరమైన సమీక్ష జరిపి పార్లమెంటుకు తెలియజేసే బదులు కేంద్రం అంతా బాగానేవుందన్న వివరణ ఇవ్వడం అవాస్తవికతకు అద్దంపడుతుంది. సెప్టెంబరు రెండవ వారానికి మూడవ వారానికి మద్య పాజిటివ్ కేసు 2.6 శాతంతగ్గినట్టు ప్రభుత్వం చెబుతున్నది.

ఇదే కాలంలో పరీక్షల సంఖ్య 8.4శాతం తగ్గిందని కూడా చెప్పాల్సి వుంటుంది. పరీక్షలో అయిదు శాతం పాజిటివ్ కేసు వున్నప్పుడు మరింత పెంచాలే గాని తగ్గించడం వలన వ్యాప్తి పెరిగినా నమోదు కాకుండా పోతాయని దానివలన భవిష్యత్తులో నష్టం వాటిల్లుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇలా పరీక్ష సంఖ్య తగ్గిపోతుండడం వలన వైరస్ తాకిడి తగ్గిందనే పోరబాటు అభిప్రాయం పెరుగుతోందని అంటువ్యాధు నిపుణులు హెచ్చరించారు. కాని ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ ఈ హెచ్చరికను కొట్టిపారేయడం ప్రభుత్వ విధానాన్ని ప్రతిబింబిస్తున్నది. మరోవైపున కేవలం ఏడు రాష్ట్రాల్లో నే దాదాపు డెబ్బై శాతం పాజిటివ్ కేసులు వుంటున్నాయంటూ ప్రధాని మోడీ ఆయా రాష్ట్రాల ముఖ్య మంత్రుతో సమావేశం జరపడం..అంతా బాగుందన్న రీతిలో మాట్లాడడం కూడా సరికాదు. నిజానికి కేంద్రం అలర్ట్‌గా ఉండి, రాష్ట్రాలను అలర్ట్ చేసి ఉంటే ఇంతటి విప్తత్తు వచ్చేది కాదు. యధారాజా తథా ప్రజా అన్న చందాన కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తుంటే ప్రజలు మాత్రం ఏం చేస్తారు.

ఉప ఎన్నికలపై 29న నిర్ణయం

రాష్ట్రాల సిఇసిలతో చర్చిస్తాం
సీఈసీ సునీల్ ఆరోరా వెల్లడి

న్యూఢిల్లీ,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): దేశవ్యాప్తంగా ఒక లోకసభ స్థానానికి, 64 అసెంబ్లీ స్థానాలకు జరుగాల్సిన ఉప ఎన్నికలపై ఈనెల 29న నిర్ణయం తీసుకోనున్నట్లు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) సునీల్ ఆరోరా చెప్పారు. ఉప ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ రాష్ట్రాల నుంచి పలు అభ్యర్థనలు వచ్చాయని, ఆ అభ్యర్థనలు అన్నింటిని పరిశీలించి ఆయా రాష్ట్రాల ఎన్నికల అధికారులు, ప్రధాన కార్యదర్శులతో సమగ్రంగా చర్చించి ఎన్నికల తేదీని ఖరారు చేస్తామని ఆయన తెలిపారు. బీహార్‌లోని వాల్మీకి నగర్ లోక్‌సభ నియోజకవర్గంతోపాటు వివిధ రాష్ట్రాల్లోని 64 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగాల్సి ఉంది. ఆ 64 స్థానాల్లో 27 స్థానాలు మధ్యప్రదేశ్‌లోనే ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ యువ నాయకుడు జ్యోతిరాదిత్య సింధియా అప్పటి సీఎం కమల్‌నాథ్‌తో విభేదించి తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి బీజేపీలో చేరారు. దీంతో కమల్‌నాథ్ సర్కారు కుప్పకూలింది. అదేసమయంలో సింధియా వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపడింది. అందుకే మధ్యప్రదేశ్‌లో ఉప ఎన్నికలు జరుగాల్సిన అసెంబ్లీ స్థానాలు ఎక్కువగా ఉన్నాయి. మధ్యప్రదేశ్ తర్వాత అత్యధికంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఎనిమిదేసి స్థానాలకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. మణిపూర్‌లో ఐదు, అసోం, జార్ఖండ్, కేరళ, నాగాలాండ్, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో రెండేసి స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఇక ఛత్తీస్‌గఢ్, హర్యానా, కర్ణాటక, పశ్చిమబెంగాల్‌లో ఒక్కో అసెంబ్లీ స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు.

బాలు గాత్రం వల్లే నా పాటకు జాతీయ అవార్డు : అశోక్ తేజ

హైదరాబాద్ , సెప్టెంబర్ 25: ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం మృతిపట్ల ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాలు మహోన్నతమైన గాయకుడు అని ఆయన కొనియాడారు. బాలు గాత్రం వల్లే తన పాటకు జాతీయ అవార్డు వచ్చిందని గుర్తు చేశారు. బాలు మృతితో గేయ రచయితలందరి గొంతు మూగబోయింది. వర్ధమాన గేయ రచయితలను ఆయన ప్రోత్సహించేవారు అని అశోక్ తేజ గుర్తు చేసుకున్నారు. ఠాగూర్ చిత్రంలో అశోక్ తేజ రాసిన నేను సైతం పాటను బాలు ఆలపించారు. ఈ పాటకు 2003లో జాతీయ అవార్డు వచ్చింది.

బాలు మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రజనీకాంత్

హైదరాబాద్ , సెప్టెంబర్ 25:ఏ ఒక్క భాషకే పరిమితం కాకుండా భారతదేశంలోని అన్ని భాషలలో అనేక పాటలు పాడిన ఎస్పీ బాలు ఈ రోజు చెన్నైలోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన మృతిపై సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు సంతాపం తెలియజేశారు. ఆయన మృతితో సంగీత ప్రపంచం మూగబోయింది. తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ బాలు మృతిపై విచారం వ్యక్తం చేశారు.

ఓ వీడియో ద్వారా మాట్లాడిన రజనీకాంత్.. మీరు ఎన్నో ఏళ్ళు నా గొంతుకగా మారారు. మీ జ్ఞాపకాలు ఎప్పటికీ నాతో ఉంటాయి. బాలు పాటకు, ఆయన వాయిస్‌కు ఎంతోమంది అభిమానులు ఉన్నారు. సినీ ప్రపంచం రఫీగారు, కిషోర్ కుమార్‌గారు, ఘంటశాలగారు, టి.ఎం.సుందర్‌రాజన్‌గారు ఇలా ఎంతో మంది గొప్ప గాయకులను చూసింది. వీరిని మించిన గొప్పతనం బాలులో ఉంది.

మిగతా వారందరు వారివారి మాతృబాషలలో పాటలు పాడగా, బాలు మాత్రం అన్నీ భాషల్లో పాటలు పాడారు. కాబట్టి బాలుగారంటే ఇండియాలో చాలా మందికి తెలుసు. ముఖ్యంగా దక్షిణాదిలో ఆయన అభిమానులు కానీ వారుండరు. తీయని స్వరాన్ని ఎలా మరచిపోగలం. ఆయన ఇక లేరనే విషయం బాధగా ఉంది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని రజనీకాంత్ పేర్కొన్నారు.

బాలు భౌతికంగా దూరమైన పాటల రూపంలో బతికే ఉంటారు-మంత్రి సత్యవతి రాథోడ్

హైదరాబాద్, సెప్టెంబర్ 25: గానగంధర్వుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషా నేపథ్య గాయకులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం మరణం పట్ల గిరిజన సంక్షేమ సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బాలసుబ్రహ్మణ్యం మరణం తీరని లోటుగా అభివర్ణించారు. పాటకు పట్టం కట్టి, తెలుగు గొప్పతనాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన తెలుగు గాయకుల్లో బాలసుబ్రహ్మణ్యం చిరస్థాయిగా నిలిచిపోతారని, ధృవతారగా మిగిలిపోతారన్నారు. భౌతికంగా ఆయన దూరమైన పాటగా ఎప్పటికీ మనతోనే ఉండిపోతారన్నారు. ఆయన పాటకు మరణం లేదన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

కరోనా టెస్టుల స్థాయి పెరిగితేనే నిజాలు తెలుస్తాయి

ఆ దిశగా వైద్యరంగం అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

న్యూఢిల్లీ,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): ప్రజలు ఎవరు ముందుకు వచ్చినా కరోనా టెస్టులు జరిగే స్థాయికి ఇంకా మనం చేరుకోలేదు. అలాగే కరోనా పాజిటివ్ వచ్చిన వారికి చికిత్సలు అందుబాటులో లేవు. ప్రభుత్వాసు పత్రుల్లో కనీసంగా పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళితే జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నారు. చివరికి లక్షలుపోసి శవాలను స్మశానాకి పంపాల్సిన దుస్థితిని వందలాది కుటుంబాలు ఎదుర్కొన్నాయి. వీరి రోదన అరణ్యరోదనగానే మారింద తప్ప ప్రభుత్వాలు పట్టించుకోలేద. ఎవి తమిళనాడు, మహారాష్ట్ర పంజాబ్, ఢల్లీ,ఉత్తర ప్రదేశ్, కర్ణాటకలే తాకిడి ఎక్కువగా వుందని గుర్తించిన కేంద్రం ఆయా రాష్ట్రాలకు చేసింది కూడా ఏమీ లేదు. కరోనా నిధులపై కేంద్ర,రాష్ట్రాల మధ్య అగాధం ఉంది. నిధుల విడుదలపై పరస్పర విమర్శలు చోటుచేసుకుంటున్నాయి. ఇదే సందర్భంలో ప్రధాని మోడీ వివిధ రాష్ట్రాల సిఎంలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ బాగానే వుంది గాని ఈ సమావేశంలో పరిష్కారాలపై కొత్తగా వ్యూహం రూపొందించినదేమీ లేదు. సక్రమంగా పరీక్షలు జరిపితే మరిన్ని రాష్ట్రాలు ఈ జాబితాలో చేరతాయన్నది కాదనలేని సత్యం. ఈ విషయంలో కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ కూడా మలిదపా విజృంభణ గురించి హెచ్చరిస్తుంటే కేంద్రం ఆ పాఠాలు తీసుకోవడం లేదు. వైద్యశాలల పడక పెంపులో గాని కార్పొరేట్ ఆస్పత్రును ఒప్పించి సేవను వినియోగించుకోవడంలో గాని సరైన ఆహారం మాస్కు కిట్లు వంటివి పెంచడంలో గాని పెద్ద పురోగమనం కనిపించడం లేదు. ఉద్యోగులకు అదనంగా సాయపడవసిందిపోయి జీతాల కోతలు, తొలగించేహక్కు యాజమాన్యాలకు కల్పించారు. గ్రామాలలో పనులు చాలడంలేదు. ఆఖరుకు వైరస్ వ్యాప్తిపై పోరాడాల్సిన ఆసుపత్రుల ఔట్‌సోర్సింగ్ వైద్యసిబ్బంది, జూనియర్ డాక్టర్ల వంటివారు ఆందోళనలు చేయవలసి వస్తున్నా పట్టించుకోని దుస్థితి నెలకొంది. వారిని దాడుల నుంచి కాపాడేందుకు ఒక శాసనం తీసుకువచ్చిన కేంద్రం ఆర్థికంగా ఆదుకోవ దానికి ముందుకు మాత్రం రావడం లేదు. చప్పట్లు దీపాలతో మొదలై లాక్‌డౌన్ వరకూ సాగిన మన కరోనా వ్యూహం విఫలత దేశ నేతల వైఫల్యానికి ఓ పెద్ద హెచ్చరిక. కేంద్ర రాష్ట్రాల్లో మంత్రులు ప్రజా ప్రతినిధులు ఎందరో ప్రాణాలు వదిలారంటే ఇక సామాన్యుల గురించిఏం చెప్పగలమో ఆలోచించాలి. ప్రజలు తమకు తాముగా మాస్కులు పెట్టుకోవడం, శానిటైజర్లు రాజుకోవడం మినహా చేయగలిగింది ఏమీ లేదు. అతిశయాలు ఆత్మ వంచన మాని నిజంగా ప్రజలను ఆదుకోవడానికి ముందుకు రావసిన సమయమిది. ఇంకా సమయం తీసుకునే వాక్సిన్ కోసం నిరీక్షణ కన్నా అది ముఖ్యమైన కర్తవ్యం. వ్యాక్సిన్ వచ్చే వరకు ప్రజలను ఎలా కాపాడాలన్న వ్యూహం లోపించింది. ఆర్థికంగా ఎలాగూ దేశాన్ని గాడిలో పెట్టడం లేదు. కానీ ఆరోగ్యపరంగా కూడా భరోసా దక్కని దుస్థితులు నెలకొన్నాయి.

రైతు ర్యాలీలతో బిజెపికి చెక్

రెవెన్యూ చట్టంతో మేలు అంటూ ప్రచారం
కేంద్ర వ్యవసాయ చట్టాలు ఉరి అంటూ విమర్శలు
రాజకీయంగా గ్రామాల్లో టిఆర్ఎస్ హంగామా

హైదరాబాద్,సెప్టెంబర్25 (ఆంఎన్ఎ): కెసిఆర్ చేసింది రైట్ ..మోడీ చేసింది రాంగ్.. ఇప్పుడు జిల్లాల్లో బిజెపిని ఎదుర్కో వ్యూహంలో టిఆర్ఎస్ శ్రేణులు బాగా పనిచేస్తున్నాయి. రెవెన్యూ చట్టానికి మద్దతుగా ర్యాలీలు తీస్తూనే, కేంద్రం తీసుకుని వచ్చిన అగ్రి బిల్లులను వ్యతిరేకిస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. సర్పంచ్ స్థాయి నుంచి ఎంపి వరకు గ్రామాల్లో ఇప్పుడు రాజకయా హంగామా సృష్టిస్తున్నారు. కేంద్ర బిల్లులకు వ్యవిరేకంగా వామపక్షాలు కూడా వేరుగా ఆందోళనలకు పూనుకుంటున్నారు. మొత్తంగా రాష్ట్రంలో మరోమారు టిఆర్ఎస్ గ్రామస్థాయిలో రాజకీయంగా పట్టుసాధించే ప్రయత్నాల్లో పడింది. ఇది గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల్లో గెలుపునకు పనికి వచ్చేలా చూస్తోంది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన రెవెన్యూ చట్టానికి సర్వత్రా మద్దతు లభిస్తున్నదని ర్యాలీలతో ప్రచారం చేసుకుంటోంది. . భూ సమస్యల పరిష్కారం కోసం ఈ చట్టం తమకు ఎంతో మేలు చేస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలు జిల్లాల్లో స్థానిక నాయకులు, రైతులు, ప్రజలు ట్రాక్టర్లు, బైక్‌లతో భారీ ర్యాలీ తీస్తున్నారు. సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నారు. రైతులు, ప్రజలు భారీగా హాజరయ్యేలా టిఆర్ఎస్ శ్రేణులు ప్రోత్సహిస్తున్నారు. రైతు బాగే.. రాష్ట్రం బాగు అని తలచే ముఖ్యమంత్రి ఉండడం మన అదృష్టమని నేతలు పలుచోట్ల ర్యాలీల్లో మాట్లాడుతున్నారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే లంతా పోటీపడి ట్రాక్టర్లతో ర్యాలీలు తీస్తూ టిఆర్ఎస్ జెండాలను ప్రదర్శిస్తున్నారు. గత పాలకులు వ్యవసాయం దండుగ అంటే.. మన ముఖ్యమంత్రి వ్యవసాయం పండుగ కావాలనే లక్ష్యంతో రైతులను అన్ని విధాలా బాగు చేయడానికి కంకణం కట్టుకున్నారన్నారు. ఇందుకోసం ప్రపంచంలో లేని రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వ్యవసాయం లాభాల బాట పట్టడంతో గ్రామాల్లో భూములకు రేట్లు పెరిగాయన్నారు. మేనిఫెస్టోలో పెట్టని ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశంలో తెలంగాణ పేరు నలుమూలలా వినిపించేలా చేసిన నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. పాత రెవెన్యూ చట్టంతో రైతు నుంచి ఐఏఎస్ ఆఫీసర్ వరకు ఇబ్బందులు పడ్డారని, నూతన చట్టంతో భూములు అమ్మా లన్నా, కొనాలన్నా ఎక్కడా రూపాయి లంచం ఇచ్చే పని లేకుండా భూ మార్పిడి జరుగుతుందన్నారు. ఈ చట్టంతో ప్రజలు స్వచ్ఛందంగా సంబురాలు చేసుకుంటున్నారన్నారు. కరోనా సమయంలోనూ సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెచ్చిన నూతన రెవెన్యూ చట్టంతో రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరుస్తున్నదన్నారు. వీఆర్వో వ్యవస్థను రద్దు చేసి, కొత్త రెవెన్యూ చట్టంతో సీఎం కేసీఆర్ రైతులు, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేశారని కొనియాడు తున్నారు. కేంద్రం తెచ్చిన బిల్లులు కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేవిగా, రైతులకు అన్యాయం చేసేవిగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అగ్రి బిల్లులను కేంద్రం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే, కేంద్రం వ్యవసాయ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని మండిపడ్డారు. దేశంలో రైతుల నడ్డి విరిచేలా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 20 రాష్ట్రాలు వ్యతిరేకించినా కేంద్రం బిల్లులను ఆమోదింపజేయడం అప్రజాస్వామికమన్నారు. మరోవైపు కేంద్రం తెచ్చిన రైతు వ్యతిరేక ఆర్డినెన్స్‌లను రద్దు చేయాలని వామపక్ష నాయకులు గళమెత్తున్నారు. ఈ సందర్భంగా సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో జిల్లాల్లో నిరసనలు చేపడుతున్నారు. రైతుకు వ్యతిరేకంగా, కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఆర్డినెన్సులు జారీ చేసిందన్నారు. ఈ చట్టాలు రైతులకు శాపాలుగా మారాయని, వ్యవసాయానికి మరణ శాసనాలుగా మారాయన్నారు. సంస్కరణలతో రైతులకు నష్టం జరుగుతున్నదని అన్నారు. కరోనా కష్టాలతో కార్మికులు తల్లడిల్లు తుంటే కేంద్రం వారిని పట్టించుకోవడం లేదని అన్నారు. కార్పొరేట్ పెట్టుబడి దారులకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని వామపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కేంద్ర ప్రభు త్వం తీసుకొచ్చిన మూడు ఆర్డినెన్స్‌లను రద్దు చేయాలని కోరుతూ పార్టీలకతీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజలంతా కరోనాతో అతలాకుతలం అవుతుంటే రైతు వ్యతిరేక బిల్లును తీసుకురావడం అనైతిక చర్యగా పేర్కొన్నారు.

ధరణి వెబ్ సైట్‌లో వ్యవసాయేతర భూములన్నీ నమోదు చేస్తాం

కరీంనగర్, సెప్టెంబర్ 25: ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రెవెన్యూ చట్టం ప్రకారం ధరణి వెబ్ సైట్ లో వ్యవసాయేతర భూములన్నీ నమోదు చేస్తామని బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. నగరాలు పట్టణాల్లోని ప్రతి ఇంచు భూమి కూడా ఎందుకు సంబంధించింది ఎవరి స్వాధీనంలో ఉంది అన్న వివరాలతో ధరణి వెబ్ సైట్ లో నమోదు అవుతాయని పేర్కొన్నారు. వీటిల్లో నమోదు చేసుకోకపోతే ప్రభుత్వ భూమిగా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు.

దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజాప్రతినిధులందరూ కూడా తమ ప్రాంతాల్లోని ప్రతి స్థలాన్ని ధరణి వెబ్ సైట్ లో నమోదు అయ్యేవిధంగా చూడాలని కోరారు. ఎల్ఆర్ఎస్ అమలులో మున్సిపల్ ప్రజాప్రతినిధులు కీలకంగా వ్యవహరించాలని మంత్రి గంగుల కోరారు.

వ్యవసాయ బిల్లులపై మండిపడ్డ రైతులు

భారత్ బంద్ పిలుపుతో రోడ్డెక్కిన అన్నదాతలు
ఉత్తరాది రాష్ట్రాల్లో జాతీయ రహదారుల దిగ్బంధం

న్యూఢిల్లీ,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ బిల్లులపై రైతులు ఇచ్చిన బంద్ పిలుపు ఉత్తరాదిలో తీవ్ర ప్రభావం చూపింది.జాతీయ రహదారుల దిగ్బంధం, రైల్ రోకో వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ తమ నిరసనలు తెలియజేసారు. దేశవ్యాప్తంగా బంద్‌కు మద్దతుగా.. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, ద్రవిడ మున్నేట్రా కగం, తృణమూల్ కాంగ్రెస్, రాష్ట్రీయ జనతాదళ్ సహా 18 ప్రతిపక్షపార్టీలు మద్దతు తెలిపాయి. భారత్ బంద్‌కు పిలుపునిచ్చిన యూనియన్లలో భారతీయ కిసాన్ యూనియన్ (బికెయు), అఖిల భారత రైతు సంఘం (ఎఐఎఫ్‌యు), అఖిల భారత కిసాన్ సంఘర్ష్ సమన్వయ కమిటీ (ఎఐకెఎస్‌సిసి), అఖిల భారత కిసాన్ మహాసంఘ్ (ఎఐకెఎం) ఉన్నాయి. పంజాబ్‌లో బంద్ ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. ఢిల్లీ – హర్యానా సరిహద్దును కూడా మూసివేసే అవకాశం ఉంది. అయితే పంజాబ్, హర్యానాల్లో 31 రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు గత నాలుగు రోజుల నుంచి ధర్నాలు, నిరసనలు కొనసాగించారు. పార్లమెంట్ ఆమోదించిన వ్యవసాయ బిల్లులను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు భారత్ బంద్ నిర్వహిస్తున్నారు. ఈ వ్యవసాయబిల్లులతో చిన్న సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతారని ప్రతిపక్షాలు, రైతు సంఘాలు ఆందోళన చేస్తున్నాయి.

పంజాబ్,హర్యానా తదితర రాష్ట్రాల్లో రైతులు రోడ్డెక్కి నిరసనలు తెలిపారు. ఈ బిల్లులను రైతు వ్యతిరేక బిల్లులుగా పరిగణిస్తూ పంజాబ్ రాష్ట్రం సంపూర్ణ బంద్ పాటించింది. హర్యానా, బిహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో సైతం రైతులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తున్నారు. బిహార్‌లో రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) ఆధ్వర్యంలో వ్యవసాయ బిల్లులపై రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ నేతృత్వంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించి వ్యవసాయ బిల్లులపై నిరసన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో రైతులు నిరసనలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వాలని విమర్శిస్తూ పెద్ద ఎత్తున ధర్నాలు చేపట్టారు. ఢిల్లీ–మీరట్ హైవే మూసివేయడంతో వందల సంఖ్యలో చేరుకున్న రైతులు అక్కడే ధర్నా నిర్వహించారు. హర్యానాలో రైతుల నిరసన పెద్ద ఎత్తున కొనసాగుతోంది. కాగా పంజాబ్–హర్యానా సరిహద్దును పోలీసులు మూసివేశారు. పంజాబ్ నుంచి వస్తున్న రైతు నిరసన ట్రాక్టర్లను సరిహద్దులోనే అడ్డుకుని హర్యానాలోకి ప్రవేశించకుండా నిలువరించారు. ఇక పంజాబ్‌లో రైతుల నిరసన ఉధృతంగా సాగింది. ఈ నిరసనకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ఇచ్చింది.

పంజాబ్‌లోని రోడ్లన్నీ రైతుల ట్రాక్టర్ల ర్యాలీలతో నిండిపోయాయి. కాగా, రైతు నిరసనలపై ఇప్పటి వరకు ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని, నిరసనల్లో ఎలాంటి అసాంఘీక ఘటనలు జరగలేదని పంజాబ్ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ అన్నారు. చాలా ప్రాంతాల్లో రైలు ప్రయాణాలను రైతులు అడ్డుకున్నారు. రైల్వే లైన్‌లపై బైటాయించి నిరసన వ్యక్తం చేస్తున్

బిజెపికి కొమ్ముకాసేలా వైకాపా, టిడిపి

టిఆర్ఎస్‌లా గట్టిగా వ్యతిరేకించలేక పోయిన పార్టీలు

ఇరుపార్టీల మధ్య గొడవలతో చోద్యం చూస్తున్న బిజెపి

అమరావతి,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): వ్యవసాయ బిల్లులను వ్యతిరేకించడం ద్వారా టిఆర్ఎస్ కేంద్రంలోని బిజెపిని ఢీకొనే ప్రణాళికల్లో ఉంది. బిజెపి ఏకపక్షంగా బిల్లులను ఆమోదించిందని, రైతుకు వ్యతిరేకంగా ఈ బిల్లు ఉందని తెలంగాణ నుంచి టిఆర్ఎస్ పూర్తిగా వ్యతిరేకించింది. ఎపిలో ఆగర్భ శత్రువులైన పాలక వైసీపీ ప్రతిపక్ష టిడిపిలు మాత్రం వ్యవసాయ బిల్లులను పూర్తిగా బలపర్చాయి. సహజంగా కాంగ్రెస్ వ్యతిరేకిం చింది. ఏపికి ప్రత్యేక హోదా విభజన హామీ అమలు విషయంలో కేంద్రం పెద్దగా స్పందించక పోయినా వైకాపా పెద్దగా పట్టించుకోలేదు. అయినా బిజెపిని వైకాపా బలపరుస్తోంది. కానీ టిఆర్ఎస్ అలాగాకుండా వ్యవసాయ బిల్లులు, విద్యుత్ బిల్లులపై స్పష్టమైన వైఖరితో కేంద్రంపై యుద్ధం ప్రకటించింది. ఇకపోతే ఎపిలో అంతర్వేది రథం దుర్ఘటన నేపథ్యంలో ప్రభుత్వంపైనా అక్కడి బిజెపి నేతలు వేడిపెంచుతున్నారు.

రాజధాని మార్పు విషయంలో టిడిపి వాదనను తొసిపుచ్చిన బిజెపి పోలవరం నిధుల విడుదలలో ప్రస్తుత ప్రభుత్వానికి కూడా రిక్తహస్తం చూపింది. అయినాసరే జిఎస్‌టి లోటు నుంచి రైతు బిల్లు వరకూ ప్రతి విషయంలో జగన్ కేంద్రానికి మద్దతు నివ్వడం గమనించాలి. జగన్‌పై కేసుల కారణంగానే మీరు లొంగిపోతున్నారని ఈ రెండు పార్టీలు పరస్పరం ఆరోపించుకుంటాయి. అమరావతి ఇన్‌సైడర్ ట్రేడింగ్ పై సిబిఐ దర్యాప్తు జరపాలని వైసీపీ కోరితే రాష్ట్రంలో పాలన కుప్పకూలింది గనక కేంద్రం జోక్యం చేసుకోవాని టిడిపి డిమాండ్ చేస్తోంది. వీరిద్దరి గొడవల మధ్య బిజెపి తన రాజకీయ వ్యూహం కొనసాగిస్తున్నది. ఇదేసమయంలో టిఆర్ఎస్ వ్యతిరేక తర్వాత తెలంగాణలో బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ దాడి మరింత పెరిగింది. అయితే బిజెపిని గట్టిగా వ్యతిరేకించే క్రమంలో టిఆర్ఎస్ ఎక్కడా తగ్గడం లేదు. టిఆర్ఎస్ మాత్రమే గాక బిజెడి,అన్నాడిఎంకె, అకాలీదళ్ తో సహా వ్యతిరేకించడం చూస్తుంటే వ్యవసాయ బిల్లులపై సమగ్ర చర్చ చేసివుంటే బిజెపికి కలసి వచ్చేది. కానీ బిజెపి అలా చేయలేదు. బలం ఉంది కదా అని చట్టాలకు ఆమోదం పొందేలా చేసింది. నరేంద్ర మోడీ రెండవసారి అధికారంలోకి వచ్చాక బిజెపి పరిస్థితి ఏకపక్షంగా,నిరంకుశంగా ఉన్నాయన్న అభిప్రాయాన్ని ఈ పరిణామాలు ధృవ పరుస్తు న్నాయి. రాజ్యసభలో దూకుడు చర్చ ఓటింగు దాటవేత అందుకు అద్దం పడుతున్నాయి. రైతు ప్రయోజ నాలకు భంగం కలిగించేవిగా వున్నాయని ప్రతిపక్షాలతో పాటు పాలక ఎన్‌డిఎ కూటమి పురాతన భాగస్వామి అకాలీదళ్ కూడా ప్రకటించింది. గతంలో పలుమార్లు మద్దతునిచ్చిన టిఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించడమే గాక తేనెపూసిన కత్తిగా ముఖ్యమంత్రి కెసిఆర్ అభివర్ణించారు. మొదటి నుంచి మద్దతునిస్తున్న బిజూ జనతాదళ్, అన్నాడిఎంకె కూడా ఆలోచనలో పడినట్టు కథనాలు వచ్చాయి. పాలక కూటమికి స్వంతంగా మెజార్టి లేని రాజ్యసభలో తప్పక ఓటింగు జరిపి వుండాల్సింది. అయితే ఆ విధంగా చేయకపోవడానికి ఏకైక కారణం కీలకమైన భాగస్వాములు మద్దతుదారులు కూడా వ్యతిరేకించడమే. దేశంలో రైతు ఉత్పత్తుల అమ్మకాన్ని ధరనూ వినియోగదారుల ప్రయోజనాలు అమితంగా ప్రభావితం చేసే ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలని ప్రతిపక్షాలు చేసిన సూచనను మొండిగా తోసిపుచ్చడంతో సహజంగానే వారి నిరసన తారస్థాయికి చేరింది. పెద్దల సభగా చెప్పే రాజ్యసభలో ఇలాంటి బిల్లును కొంతవరకైనా చర్చించడం ఆనవాయితీ.

మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌కు కరోనా

హైదరాబాద్,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి ఎవ్వరినీ వదలడం లేదు. సామాన్యుల నుంచి ప్రజాప్రతినిధులు, అధికారుల వరకు వైరస్ బారినపడి విలవిలలాడుతున్నారు. బీజేపీ నాయకుడు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌కు గురువారం కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆయన ప్రభుత్వ నేచర్ క్యూర్ ఆస్పత్రిలో చేరి చికిత్స తీసుకుంటున్నారు. గత వారం రోజులుగా తనను కలిసేందుకు వచ్చిన వారు కరోనా పరీక్ష పరీక్ష చేయించుకొని హోం క్వారంటైన్‌లో ఉండాలని ఆయన కోరారు.

ఏనుగుదాడిలో బాలిక మృతి

చిత్తూరు,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ):చిత్తూర్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఏనుగు దాడిలో 17 ఏండ్ల బాలిక మృతి చెందింది. తమిళనాడు సరిహద్దు హోసర్ పరిధిలోని కృష్ణగిరి అటవీ ప్రాంతం నుంచి ఏనుగు తప్పించుకుంది. బుధవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో చిత్తూర్ జిల్లా సరిహద్దులోని మల్లమూరు గ్రామంలోకి ప్రవేశించింది. ఏనుగును చూసేందుకు సోనియా(17) అనే బాలిక తల్లిదండ్రులతో కలిసి బయటకు రాగా ఆమెపై దాడి చేసింది. దీంతో బాలిక ఘటనా స్థలంలోనే మృతి చెందగా హతాత్

పరిణామంతో ఆమె తల్లి స్పృహకోల్పోయింది. బాధితురాలిని చికిత్స నిమిత్తం కుప్పంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బాలిక తండ్రి ఏనుగు దాడి నుంచి తృటిలో తప్పించుకున్నాడు. డీఎఫ్ఓ రవిశంకర్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కుప్పం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్‌కౌంటర్ మృతుల శవాలను ఫ్రీజ్ చేయండి

-ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు

హైదరాబాద్,సెప్టెంబర్24(ఆర్ఎన్ఎ): చర్ల ఎన్‌కౌంటర్‌పై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. మృతుల బాడీలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆస్పత్రిలో ఫ్రీజ్ చేయాలని సూచించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చెన్నాపురం అటవీ ప్రాంతంలో బుధవారం రాత్రి జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో చనిపోయిన ముగ్గురు మృతదేహాలను ఫ్రీజ్ చేయాలని పిటీషనర్ తరపు న్యాయవాది రగునాథ్ హైకోర్టును కోరారు. ఈ ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులపై సెక్షన్ 302 కింద కేసు నమోదు చేయాలని తెలిపారు. మృతదేహాలను వరంగల్ ఎంజీఎం, ఉస్మానియా ఆసుపత్రికి తరలించాలన్నారు. అదే విధంగా మృత దేహాలకు ఫోరెన్సిక్ నిపుణులతో పోస్టు మార్టం చేపించాలని హైకోర్టును కోరారు.

అయితే ఇప్పటికే మూడు మృతదేహాలను పోస్టుమార్టం చేసి కుటుంబసభ్యులకు అప్పగించామని ప్రభుత్వం బదులిచ్చింది. దీనిపై స్పందించిన న్యాయస్థానం కుటుంబ సభ్యుల నుండి మృతదేహాలను తీసుకుని భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ హాస్పిటల్‌లో ఫ్రీజ్ చేయాలని ప్రభుత్వానికి సూచించింది. అంతేకాకుండా ఎంజీఎం ఫోరెన్సిక్ నిపుణులతో రీ పోస్టుమార్టం చేపించాలని ఆదేశించింది. పోస్టుమార్టం మొత్తం వీడియో గ్రఫీ చేపించి రిపోర్ట్ షీల్డ్ కవర్‌లో సమర్పించాలని ప్రభుత్వానికి ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 5 కు వాయిదావేసింది.

ఏడో విడతకు ఇప్పటినుంచే ప్రణాళిక

-హరితహారంపై కలెక్టర్ సన్నద్ధత

మంచిర్యాల,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితాహారంలో భాగంగా ఏడవ విడత కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అంతా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ భారతి హోళికేరి పేర్కొన్నారు. హరితాహారానికి సంబంధించి 311 గ్రామపంచాయతీలలో మొక్కలు పెంచేందుకు అవసరమైన పాలిథిన్ కవర్లు, టేకు స్టంప్స్, విత్తనాలకు సంబంధించి హైదరాబాద్, నల్గొండ, చిట్యాల నుంచి వివిధ కంపెనీల సీల్డ్ టెండర్లను తెరిచిన అనంతరం కలెక్టర్ ధరలను నిర్ణయించారు. ఇకపోతే నెలాఖరులో కస్టమ్స్ మిల్లింగ్ రైస్ పూర్తి చేయాలని కలెక్టర్ భారతి హోళికేరి ఆదేశించారు. పౌరసరఫరాలశాఖ అధికారి వి వెంకటేశ్వర్లుతో కలిసి రైస్ మిల్లర్లనుద్దేశించి మాట్లాడారు. ఇదివరకే గడువును పలుమార్లు పెంచుతూ వచ్చామని, సివిల్ సప్లయీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ నెలాఖరులోగా సీఎంఆర్ పూర్తి చేయాల న్నారు. లేని పక్షంలో ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశామని, శాఖాపరంగా తీసుకునే చర్యలకు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి రైస్‌మిల్లులు బాయిల్డ్ రైస్‌మిల్లుల నుంచి 6600 మెట్రిక్ టన్నుల బియ్యం ఎఫ్‌బీఐకి ఇవ్వాల్సి ఉందన్నారు. ఈనెల 30లోగా బియ్యంను ఎఫ్‌సీఐకి తరలుతుందో రిపోర్టును రోజూ తెలియజేయాలని సూచించారు.

అల్లంపంటలో గంజాయి సాగు

-ధ్వంసం చేసిన ఎక్సైజ్ అధికారులు

సంగారెడ్డి,సెప్టెంబర్25(నేటినిజం ప్రతినిధి): జిల్లాలోని మొగుడంపల్లి మండలం ఉప్పర్ పల్లిలో గంజాయి మొక్కలను ఎక్సైజ్ అధికారులు ధ్వంసం చేశారు. అల్లం పంటలో అక్రమంగా గంజాయి సాగు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. శుక్రవారం దాడులు నిర్వహించి సుమారు 300 మొక్కలను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎవరైనా గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడుల్లో ఎక్సైజ్ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ కా డోస్.. ఆధాగంటా రోజ్

కొద్ది క్రమశిక్షణతో సాధన చేస్తే సాధ్యమే

కోహ్లీ తదితరులతో ప్రధాని ఫిట్‌నెస్ ముచ్చట్లు

న్యూఢిల్లీ,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): ఫిట్‌నెస్' కు ఐకాన్స్ గా భావించే కొందరు ప్రముఖులతో ప్రధాని నరేంద్ర మోదీ గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 'ఫిట్ ఇండియా మూమెంట్' లో భాగంగా మిలింద్ సోమన్, విరాట్ కోహ్లీతో పాటు మరి కొందరితో ప్రధాని నరేంద్ర మోదీ సంభాషించారు.

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... ఆరోగ్యకరమైన ఆహారం మన జీవన విధానంలో భాగమైనందుకు ఎంతో సంతోషిస్తున్నానని అన్నారు. ఫిట్ గా మారడం చాలా మంది కష్టమనుకుంటారు. కొద్దిగా క్రమశిక్షణతో సాధన చేస్తే తేలికే. ఫిట్ గా ఉంటూ ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. ఫిట్‌నెస్ కా డోస్.. ఆధాగంటా రోజ్ అని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కెప్టెన్ విరాట్ కోహ్లీకి ఆసక్తికర ప్రశ్న వేసిన మోదీ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా ప్రధాని మోదీ భారత కెప్టెన్ విరాట్ కోహ్లీతో కూడా సంభాషించారు. ఈ సందర్భంగా మోదీ ఓ ఆసక్తికర ప్రశ్న వేశారు. భారత కెప్టెన్ హోదాలో ఉన్న మీకు కూడా యో-యో పరీక్ష (ఆటగాళ్ల ఓర్పు స్థాయిని కొలిచే పరీక్ష) నిర్వహిస్తారా?అని మోదీ ప్రశ్నించారు. దీనికి విరాట్ కోహ్లీ సమాధానమిస్తూ... సార్... యో-యో పరీక్ష చాలా ముఖ్యమైంది. ఫిట్ నెస్ దృష్టితో చూస్తే చాలా ముఖ్యమైంది. ప్రపంచ స్థాయి పరంగా చూస్తే మా జట్టు స్థాయి ఇప్పటికీ కొంచెం తక్కువే.

దానిని అన్ని విధాలా పెంచుకోడానికి ప్రయత్నిస్తున్నాం. ఇది ప్రాథమిక అవసరం. టీ 20, టెస్టు మ్యాచ్ లు ఆడాల్సి ఉంటుంది. టెస్టు మ్యాచ్ లో ఆడితే.. రోజు మొత్తం ఆడాలి. మళ్లీ రెండో రోజుకు కూడా సిద్ధం కావాలి.

అలాంటి సమయాల్లో ఫిట్‌నెస్ ఓ బెంచ్ మార్క్. నేను చొరవ తీసుకొని ఈ యో-యో పరీక్షకు హాజరవుతా. ఈ పరీక్షలో విఫలమైతే... నేను కూడా ఆటలో ఉండను. ఈ వ్యవస్థను అలా కొనసాగించాల్సిందేనని విరాట్ కోహ్లీ ప్రధాని మోదీకి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా నటుడు, మోడల్ మిలింద్ సోమన్‌తో మోదీ ఆసక్తికర సంభాషణ నిర్వహించారు. మీ వయస్సు గురించి మీరు చెప్పారు కదా.. అది నిజమేనా... ఇంకేమైనా ఉందా అని మోదీ ఆసక్తికరంగా ప్రశ్నించారు. దీనికి మిలింద్ సోమన్ సమాధానమిస్తూ... ఇదే విషయం నన్ను చాలా మంది అడుగుతుంటారు. మీ వయస్సు నిజంగా 55 ఏళ్లేనా? ఇంత వయస్సులో కూడా 500 కిలోమీటర్లు ఎలా పరుగెత్తగలరు? అప్పుడు నేను... మా అమ్మ వయస్సు 81 సంవత్సరాలు. ఇప్పటికీ మా అమ్మ పుషప్స్ చేస్తుంది. మా అమ్మే నాకు స్ఫూర్తి. చాలా మందికి కూడా ఆమే స్ఫూర్తి. ఆమె లాగా నా జీవితం కూడా ఉండాలనుకుంటానని మిలింద్ తెలిపారు. మన పూర్వజులు ప్రతి రోజూ 50 కిలోమీటర్లు నడిచేవారని, పల్లెల్లో మహిళలు కూడా నీళ్లు తీసుకురావడం కోసం, పనుల కోసం ఇప్పటికీ అంత కష్టపడతారని పేర్కొన్నారు. కానీ నగరాల్లో మాత్రం జీవన శైలి చాలా భిన్నంగా ఉందని, ఎక్కువగా కూర్చొని ఉంటే మన శక్తి, ఫిట్‌నెస్ తగ్గుతుందని ఆయన తెలిపారు. ఫిట్‌నెస్ గా ఉండాలంటే 'మానసిక బలం' ఒక్కటి ఉంటే సరిపోతుందని మిలింద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యూట్రిషియన్ రాజూతా దివాకర్‌తో ప్రధాని మాట్లాడుతూ... ఆసక్తికర విషయాన్ని, తన డైట్ రహస్యాన్ని వెల్లడించారు. వారానికి రెండు రోజులు మా అమ్మ నాకు ఫోన్ చేస్తుంది. నా యోగ క్షేమాలు అడుగుతుంది. ఫోన్ చేసి మాట్లాడినప్పుడల్లా ప్రతిరోజు 'పసుపు వాడుతున్నావా అని అడుగుతుంది. నేను కూడా సోషల్ మీడియాలో పసుపు వాడకంపై చాలా సార్లు మాట్లాడానని ప్రధాని మోదీ రాజుతా దివాకర్ తో అన్నారు.

కరోనాపై పోరుకు పకడ్బందీ చర్యలు

లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంక్‌ను ప్రారంభించిన మంత్రి

మహబూబ్‌నగర్,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): కరోనాపై పోరుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని పకడ్బందీ చర్యలు తీసుకున్నదని, భయపడాల్సిన అవసరం లేదని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్ నగరల్ లోని జనరల్ దవాఖానలో నూతనంగా ఏర్పాటు చేసిన లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంక్‌ను మంత్రి ప్రారంభించారు. కరోనా రోగులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంకును ఏర్పాటు చేశామని తెలిపారు. జనరల్ దవాఖానలో అత్యాధునిక సౌకర్యాలతో కరోనా రోగులకు చికిత్స అందిస్తున్నా మని పేర్కొన్నారు. హైదరాబాద్ కార్పోరేట్ దవాఖానల్లో ఇచ్చే చికిత్స స్థానికంగా ఉచితంగా అందిస్తున్నా మని ఆయన వెల్లడించారు. రోగులు సైతం ఇక్కడ చికిత్స పొంది నయమై సంతోషంగా ఇంటికి తిరిగి వెళ్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్ రావు, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ తాటి గణేశిష్, జనరల్ హాల్సిటల్ సూపరింటెండెంట్ రామ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా సర్కార్

మత్స్య కార్మికుల సంక్షేమానికి అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని ఎక్సైజ్ శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కేసీఆర్ అర్బన్ ఏకో పార్కులోని చెరువు, అప్పన్నపల్లి గొంగోస్ కుంట చెరువు, పోసాని కుంట చెరువుల్లో జిల్లా కలెక్టర్ వెంకట్‌రావుతో కలిసి మంత్రి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..భవిష్యత్తులో ఇక్కడి నుంచే చేపలను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసే విధంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, డీసీసీబీ వైస్ చైర్మన్ కోరమోని వెంకటయ్య, జిల్లా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు గోపాల్ యాదవ్, ఏడీ ఫిషరీస్ రాధరోహిణి, తదితరులు పాల్గొన్నారు.

కాశ్మీరీలు ద్వితీయ శ్రేణి పౌరులుగా ఉండాలనుకోవడం లేదు

చైనా పాలనే నయం అనుకునే అవకాశం లేకపోలేదు

మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు

శ్రీనగర్,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): కాశ్మీరీలు ద్వితీయ శ్రేణి పౌరులుగా ఉండాలనుకోవడం లేదని,నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు, మాజీ కేంద్ర మంత్రి ఫరూక్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. కశ్మీరీ ప్రజలు భారత్‌లో ద్వితీయ శ్రేణి పౌరులుగా వరిగణింప బడుతున్నందున, చైనా పాలనే నయం అనుకునే అవకాశం ఉందంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆర్టికల్ 370 రద్దును కశ్మీరీలు ఎన్నడూ స్వాగతించలేదని, బానిసల్లా బతికేందుకు ఇష్టపడరని పేర్కొన్నారు. కశ్మీర్ లోయలో ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తే ఒక్కసారిగా ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు చేస్తారని చెప్పుకొచ్చారు. 'ది వైర్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు ఫరూక్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా గతేడాది ఆగష్టు 5న జమ్మూ కశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని ఎన్డీయే సర్కారు ఎత్తివేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా అక్కడ భారీ ఎత్తున బలగాలను మోహరించారు. అదే విధంగా జమ్మూ కశ్మీర్ మాజీ సీఎంలు మెహబూబా ముఫ్తి, ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా సహా పలువురు నేతలకు గృహ నిర్బంధం విధించారు. ఈ విషయాల గురించి ఫరూక్ అబ్దుల్లా మాట్లాడుతూ.. కశ్మీరీ ప్రజలు ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తమను తాము భారతీయులమని భావించే స్థితిలో కూడా లేరని వ్యాఖ్యానించారు. అంతేగాక ఆర్టికల్ 370 రద్దుకు ముందు లోయలో చోటుచేసుకున్న పరిణామాలు, బలగాల మోహరింపు గురించి తాను కేంద్రాన్ని ప్రశ్నించానని, భద్రతా కారణాల దృష్ట్యానే ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సమాధానం లభించిందన్నారు. కానీ మూడు రోజుల్లోనే పరిస్థితులు పూర్తిగా మారిపోయా యని, స్వయంప్రతిపత్తిని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 370,35ఏను ఎత్తివేస్తారని అస్సలు ఊహించలేదని ఫరూక్ అబ్దుల్లా చెప్పుకొచ్చారు. కాగా జమ్మూ కశ్మీర్‌లో శాంతి భద్రతలు నెలకొనాలంటే ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలని ఇటీవల ఆయన డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.

భారత భూభాగ ప్రాంతాల్లో నేపాల్ వేలు

జనాభా లెక్కలకు సిద్ధం కావడంపై భారత్ ఆగ్రహం

ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరిక

న్యూఢిల్లీ,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): భారతదేశానికి చెందిన ప్రాంతాలైన కాలాపాని, లిపులేఖ్, లింపియాధూరాలలో జనభా లెక్కలు చేపట్టాలని నేపాల్ ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. కొత్తగా తయారుచేసిన దేశ పటాన్ని ఆమోదించడానికి రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించిన తరువాత నేపాల్ ఈ ప్రాంతాల్లో తమ అధికారిక కార్యక్రమాలు చేపట్టాలని చూస్తున్నది. తమ దేశానికి చెందిన ప్రాంతాల్లో పరాయి దేశాన్ని ఎంతమాత్రమూ అనుమతించేది లేదని భారత ప్రభుత్వం తెగేసి చెప్పింది. ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జనాభా లెక్కలు ఈ సారి 2021 మే నెలలో జరుగాల్సి ఉన్నది. నేషనల్ ప్లానింగ్ కమిషన్, దాని సెంట్రల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ నిర్వహించిన ఎక్సర్‌సైజ్‌లో దేశవ్యాప్తంగా ఇంటింటికీ సర్వే ఉంటుంది. కొత్తగా నేపాల్ మ్యాప్‌లో చేర్చిన భారత దేశానికి చెందిన కాలాపాని, లిపులేఖ్, లింపియాధూరాలలో కూడా జనాభా గణన చేపట్టాలని నిర్ణయించడమే ప్రస్తుతం రెండు దేశాల మధ్య ఘర్షణకు కారణమవుతున్నది. నేపాల్ ప్రభుత్వం చర్యల గురించి తమకు తెలియదని పిథోరాగఢ్ జిల్లా పరిపాలన అధికారులు చెప్తున్నారు. అయితే జనాభా గణన నిర్వహించడానికి నేపాల్ బృందాన్ని ఈ ప్రాంతంలోకి అనుమతించకపోవడంతో అలాంటి ప్రణాళిక ఉన్నప్పటికీ అది విఫలమవుతుందని వారు అంటున్నారు. తాము భారతీయులైనందున ఎట్టిపరిస్థితుల్లో నేపాల్ జరిపే జనాభా లెక్కల ఎక్సర్‌సైజ్‌లో పాల్గొనమని కాలాపాని స్థానికులు చెప్తున్నారు. నేపాల్ రాజకీయ నాయకత్వంలోని భారత వ్యతిరేక అంశాలు లింపియా ధురా, కాలాపాని, లిపులేఖ్ ప్రాంతాలతో కూడిన గ్రామాలలో జనాభా గణనను చేయాలనుకుంటున్నాయి. ఇందు కోసం ఒక ప్రశ్నాపత్రాన్ని కూడా రూపొందించినట్లు తెలిసింది. భారతదేశానికి వ్యతిరేకంగా దౌత్యపరమైన దాడులు చేసిన నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఒలి ఈ కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలిచినట్లు తెలుస్తున్నది. భారత్‌కు చెందిన ప్రాంతాల్లో నేపాల్ జనాభా లెక్కలు జరిపితే అది మరో ప్రచ్ఛన్న యుద్ధానికి దారితీసే ప్రమాదముంటుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. భారత్‌కు చెందిన భూభాగాలను తమ మ్యాప్‌లో చూపిన నేపాల్.. సరిహద్దుల్లో చైనా చేస్తున్న దురాక్రమణలపై ఒక్కమాట కూడా మాట్లాడటం లేదని వారు గుర్తుచేస్తున్నారు. ఇలాఉండగా, తమ దేశానికి చెందిన ప్రాంతాల్లో పరాయి దేశం అధికారులను అనుమతించేది ఉండదని భారత ప్రభుత్వం స్పష్టంచేసింది. నేపాల్‌లోని హుమ్లా జిల్లాలో చైనా ఆక్రమణకు సంబంధించిన వార్తలు స్థానిక మీడియాలో కనిపించిన తరువాత, నేపాల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ వీటిని ఖండించింది.

సన్నాహక సమావేశాలతో టిఆర్ఎస్ బిజీ

-ఎమ్మెల్సీ పట్టభద్ర ఎన్నికలే లక్ష్యంగా కార్యాచరణ

ఖమ్మం,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా నాయకులు సన్నద్ధం అవుతున్నారు. ఓటర్ల నమోదు మొదలు అభ్యర్థిని గెలిపించేలా కార్యాచరణతో ముందుకు వెళుతున్నారు. మంత్రి కెటిఆర్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జోరుగా సన్నాహక సమావేశాలు సాగిస్తున్నారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కూడా పార్టీ ఎమ్మెల్యేలు, శ్రేణులను ఉత్సాహపరుస్తున్నారు. టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని అంటున్నారు.

ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే టీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష అని జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. ఖమ్మం-నల్గొండ-వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశంలో నేతలు పాల్గొని మాట్లాడుతున్నారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని సీఎం కేసీఆర్ ప్రణాళికలు చేస్తున్నారని అన్నారు.

వందకు వందశాతం టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఎవరెన్ని కుట్రలు చేసినా టీఆర్ఎస్ విజయం తథ్యమన్నారు. రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖా మంత్రి కెటిఆర్ రాష్ట్రంలోని కంపెనీల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని, నిరుద్యోగాన్ని పారదోలేందుకు కృషి చేస్తున్నారన్నారు.

పట్ట భద్రుల ఓటు నమోదే కీలకమని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు కార్యక్రమాన్ని విజయవంతగా పూర్తయ్యేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ మంత్రి, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. 2017 లో అంతకు ముందు డిగ్రీ, ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారు ఓటు నవోదుకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. పట్ట భద్రులు తప్పనిసరిగా అక్టోబర్ 1నుంచి నవంబర్ 6 వరకు ఓటు నవోదు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుంచి రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా టీఆర్ఎస్ పార్టీదే విజయమన్నారు. ప్రజల ఆశీస్సులు టీఆర్ఎస్ పార్టీకే ఉన్నాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు.

త్వరలో జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఏవైనా టీఆర్ఎస్ పార్టీదే విజయమని కోరం కనకయ్య అన్నారు. ప్రతి ఒక్క టీఆర్ఎస్ కార్యకర్త, నాయకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్

ఆత్మ నిర్భర్ ద్వారా వీధి వ్యాపారులకు రుణాలు అందించాలి

- బ్యాంకర్లను కోరిన అదనపు కలెక్టర్ రాజర్షి షా .

సంగారెడ్డి సెప్టెంబర్ 25 (నేటినిజం ప్రతినిధి) గురువారం కలెక్టరేట్ సమావేశమం దిరంలోబ్యాంకర్లు, మున్సిపాలిటీ కమిషనర్లు,

జిల్లా అధికారులు,మెప్మా విభాగం అధికారులతో డీసీసీ,డీ ఎల్ ఆర్ సి. సమావేశం నిర్వహించారు.

చిరు వ్యాపారులకు అధికారులు,బ్యాంకర్లు చేయూతగా నిలిచి అన్ని యూనిట్లను త్వరితగతిన గ్రౌం డింగ్ చేయాలన్నారు.

కరోన విపత్కర పరిస్థితుల్లో నిరుపేదలకు ఆత్మనిర్భర్ పథకం కింద రూ.10 వేల సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో లక్ష్యం మేరకు వీధి వ్యాపారులకు రుణాలు అందించాలని బ్యాంకర్లను కోరారు.

మున్సిపాలిటీలలో (ఎస్ హెచ్ జీ) స్వయం సహాయక సంఘాలకు లక్ష్యం మేరకు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్ టి శాఖల ద్వారా వివిధ ఆర్థిక మద్దతు పథకాల లో మంజూరైన యూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలని బ్యాంకర్లను కోరారు. ఏవేని సమస్యలు ఉంటే సంబంధిత శాఖల అధికారులు బ్యాంకర్లు సంయుక్తంగా పరిష్కరించాలని సూచించారు. బ్రాంచి వారిగా పెండింగ్లో ఉన్న వివరాలు ఆయా శాఖల అధికారులు బ్యాంకర్లకు అందించాలని ఆ మేరకు వేగవంతంగా గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని బ్యాంకర్లకు సూచించారు. లబ్ధిదారులు రుణ బకాయిలు సక్రమంగా చెల్లించేలా ఆయా శాఖల అధికారులు బ్యాంకర్లకుసహకరించాలని ఆయన తెలిపారు.

సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు, ఎల్ డి ఎం రమణారెడ్డి , రెవిన్యూ డివిజనల్ అధికారులు పాల్గొన్నారు.

రోడ్డెక్కిన ఆర్టీసీ సిటీ బస్సులు

కోవిడ్ నిబంధనల మేరకు ప్రయాణికులకు అనుమతి

హైదరాబాద్,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): సిటీ బస్సులు మళ్లీ పలకరించాయి. ప్రయాణికుల కోసం పరితపించాయి. కరోనా కారణంగా డిపోలకే పరిమితమైన సిటీ బస్సులు శుక్రవారం రోడ్డెక్కాయి. దాదాపు 185 రోజుల తరువాత సిటీ బస్సులు నడుస్తున్నాయి. 25 శాతం బస్సు సర్వీసులను ఆర్టీసీ ప్రారంభించింది. ప్రతీ డిపో నుంచి 25 బస్సులను ఆర్టీసీ నడుపుతోంది. దీంతో కండక్టర్లు, డ్రైవర్లు ఉదయాన్ని డిపోలకు చేరుకఉని తమకు కేటాయించిన బస్సులతో రైట్ రైట్ అంటూ ముందుకు సాగడంతో సుదీర్ఘ విరామం తర్వాత హైదరాబాద్లో సిటీ బస్సులు రోడ్డెక్కాయి. నగరవాసుల సౌకర్యార్థం బస్సులను నడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో... శు క్రవారం ఉదయం నుంచి [illegible] బస్సులో అందుబాటు[illegible]. మొత్తంగా నగరంలో [illegible] తిరుగుతున్నాయి. ఈ బస[illegible] రూట్లలో నడుపుతున్నారు. [illegible] తర్వాత ఆర్టీసీ బస్సులను పునరుద్ధరిం చడంతో.. ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ బస్సుల్లో కొవిడ్ నిబంధనలు పాటిస్తున్నారు. ఒక్క సీట్లో ఒకరిని మాత్రమే కూర్చోబెడుతున్నారు. కొవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు విజ్ఞప్తి చేస్తున్నారు. మాస్కు లేకుంటే అనుమతించడం లేదు.

బీహార్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

మూడు దశల్లో ఎన్నికల నిర్వహణ
అక్టోబర్ 28న తొలివిడత పోలింగ్
నవంబర్ 3,7న రెండోమూడో విడతలు
నవంబర్ 10 ఓట్ల లెక్కింపు ..ఫలితాల ప్రకటన
దేశంలోని 15 రాష్ట్రాల్లో 64 స్థానాలకు ఉప ఎన్నికలు
కోవిడ్ నిబంధనల మేరకు ఎన్నికల ఏర్పాట్లు
నామినేషన్లు, ప్రచారంలో కఠిన నిబంధనలు
వివరాలు ప్రకటించిన సీఈసీ సునీల్ అరోరా

న్యూఢిల్లీ,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): బీహార్ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.మూడు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనుంది. అక్టోబర్ 28న తొలివిడత పోలింగ్, నవంబర్ 3న రెండో విడత ,మూడో విడత నవంబర్ 7న జరుగనుంది. నవంబర్ 10 ఓట్ల లెక్కింపు చేపట్టి తుది ఫలితాలను ప్రకటించనుంది. శుక్రవారం ఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో సీఈసీ సునీల్ అరోరా ఈ వివరాలను వెల్లడించారు. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలున్న బిహార్ అసెంబ్లీ గడువు నవంబర్ 29తో ముగియనుంది. దేశంలో కరోనా విజృంభణ అనంతరం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు కావడంతో ఈసీ ప్రత్యేక మార్గదర్శకాల నడుమ ఎన్నికలు నిర్వహిస్తోంది. బహిరంగ సభలు, ర్యాలీలకు ఈసీ అనుమతి నిరాకరించింది. నామినేషన్ల ప్రక్రియను ఆన్‌లైన్‌లోనూ నమోదు చేసుకునే అవకాశాన్ని సైతం కల్పించింది. కరోనా వ్యాప్తి దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద శానిటైజర్లను సైతం అందుబాటులో ఉంచుతున్నట్లు అరోరా తెలిపారు. 80 ఏళ్లు పైబడిన వారికే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు దేశంలోని 15 రాష్ట్రాల్లో 64 స్థానాలకు ఉప ఎన్నికలకు సైతం షెడ్యూల్‌ను ప్రకటించింది. చీఫ్ ఎన్నికల కమిషనర్ సునిల్ అరోరా మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోని అతి పెద్ద రాష్ట్రాల్లోబీహార్ ఒకటి అని, కోవిడ్ వేళ ప్రపంచంలో జరుగుతున్న అతిపెద్ద ఎన్నికల సమరంగా ఆయన పేర్కొన్నారు. బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఎన్నికలను నిర్వహించ నున్నట్లు తెలిపారు. సోషల్ డిస్టాన్సింగ్ కారణంగా.. అధిక సంఖ్యలో పోలింగ్ బూత్‌లు ఉ ంటాయని తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్‌లో 1500 మందికి బదులుగా వెయ్యి మందికి ఓటింగ్ అవకాశం కల్పించ నున్నారు. ఎన్నికల నియమావళి తక్షణమే అమలులోకి వస్తుందని రావత్ ప్రకటిం చారు. ఎన్నికల సందర్భంగా లక్ష పోలింగ్ కేంద్రాలను ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన ప్రకటించారు. అంతేకాకుండా పోలింగ్ సమయాన్ని మరో గంట పాటు పొడగించారు. ఎన్నికల సందర్భంగా 46 లక్షల మాస్కులు, 6 లక్షల పీపీఈ కిట్స్, 6.7 లక్షల ఫేస్ షీల్డులను, 23 లక్షల హ్యాండ్ గ్లౌజులను వాడుతామని తెలిపారు.

నామినేషన్లు వేసేందుకు ఇద్దరికి మాత్రమే అనుమతిస్తామని, అంతకంటే ఎక్కువ మందిని అనుమతించమని ఆయన స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద శానిటైజర్లను ఉంచుతామని, ఓటర్లు, అధికారలందరూ తప్పనిసరిగా భౌతిక దూరాన్ని పాటించాల్సిందేనని కరాఖండిగా పేర్కొన్నారు. అంతేకాకుండా ఓటు వేసే సమయంలో ప్రతి ఒక్కరూ గ్లౌజులు ధరించాలని సూచించారు. పోలింగ్ స్టేషన్లను పూర్తిగా శానిటైజ్ చేస్తామని తెలిపారు. ఇంటింటికి ప్రచారంలో భాగంగా కేవలం ఐదుగురు కార్యకర్తలు మాత్రమే వెళ్లాలని, నామినేషన్లు కేవలం ఆన్‌లైన్ ద్వారా మాత్రమే నింపాలని, డిపాజిట్లను కూడా ఆన్‌లైన్ ద్వారా కట్టాలని ఆయన సూచించారు. అయితే నామినేషన్లు వేసే సమయంలో మాత్రం అభ్యర్థితో కేవలం ఇద్దరు మాత్రమే రావాలని, రెండు వాహనాలను మాత్రమే వాడాలని రావత్ స్పష్టం చేశారు. పోలింగ్ చివరి సమయంలో కరోనా రోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని, ఈ వ్యవహారం అంతా కూడా ఆరోగ్య అధికారుల పర్యవేక్షణలో సాగుతుందని రావత్ తెలిపారు. 243 స్థానాల్లో 38 సీట్లు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించినట్లు సీఈసీ సునిల్ తెలిపారు. క్వారెంటైన్‌లో ఉన్నవారికి కూడా ప్రత్యేక వసతులు కల్పిస్తున్నారు. పోలింగ్ సమయాన్ని ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్ధారించారు. అయితే పెంచిన గంట సమయం.. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలకు వర్తించదని సీఈసీ సునిల్ అరోరా తెలిపారు.

బీహార్ ఎన్నికల పిటిషన్ తిరస్కరణ

బిహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వాయిదా కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది.

అక్టోబర్, నవంబర్‌లలో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికలను వాయిదా వేయాలని కోరుతూ ఈ మేరకు భారత ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేయాల్సిందిగా సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. కొవిడ్ -19 మహమ్మారి, రాష్ట్రంలో వరద పరిస్థితుల దృష్ట్యా అసెంబ్లీ ఎన్నికలు వాయిదా వేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. అంతకుక్రితం సైతం ఆగస్టు 28న ఇదే విధమైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం విచారించింది. తాజా పిటిషన్‌పై తీర్పును వెలువరిస్తూ ఇదేమీ మైదానం కాదని, ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు ఎన్నికల సంఘం ప్రతిదీ పరిశీలిస్తుందని తెలిపింది.

నిరుపేదలకు అండగా ఆపద్బాంధవుడు ఫౌండేషన్

వేములవాడ, సెప్టెంబర్ 25 (నేటినిజం ప్రతినిధి):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హన్మజిపేట గ్రామానికి చెందిన చిత్తరీ ఎల్లవ్వ కు నలుగురు సంతానం ముగ్గురు అడ పిల్లలూ ఒక కొడుకు వున్నారు..

అయితే గత కొన్ని సవత్సరాల క్రితం భర్త చనిపోయి ఒక చిన్న గుడిసె లో కటికే పేదరికాన్ని వెల్లడిస్తుంది

.అయితే ఈ విరి దిన గదా మన అపత్భందవులు పౌండేషన్ చేర్మెన్ వెంకటేష్ గారికి తెలియచేయడం తో ఆయన వెంటనే స్పందించి ఒక 25 కేజీల బియ్యం నెలకు సరివడ నిత్యావసర సరుకులు కూరగాయలను హన్మ జిపేట గ్రామ ఉప సర్పంచ్ జంకే మధు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పౌండేషన్ సభ్యులకు ప్రత్యక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు గొర్రె అనిల్. అవునూ రి ప్రశాంత్ సందేళ శశి కుమార్ . విజయ్ రాకేశ్ సుదీర్ గ్రామస్థులు పాల్గొన్నారు

రాజేంద్రనగర్‌లో దారుణ హత్య

హైదరాబాద్,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): నగరంలోని రాజేంద్రనగర్‌లో దారుణ హత్య జరిగింది. పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్ నంబర్ 161కి సమీపంలో గుర్తు తెలియని మృతదేహం లభించింది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అతడి తలపై బండరాయితో మోది హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. ఆ ప్రాంతంలో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేశారు పోలీసులు. క్లూస్ టీం ఆధారాలు సేకరించింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కేంద్ర వ్యవసాయ బిల్లు దారుణం

రైతులను మోసం చేసేదిగా ఉంది: ఎమ్మెల్యే

మహబూబాబాద్,సెప్టెంబర్25 (ఆర్ఎన్ఎ): కొత్త రెవెన్యూ చట్టం రైతులకు మేలుచేసేదిగా ఉందని, కేంద్రం తీసుకుని వచ్చిన వ్యవసాయ బిల్లు మాత్రం రైతులను ముంచేదిగా ఉందని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. రైతుల పేరు చెప్పి బిజెపి మోసం చేస్తోందన్నారు. కెసిఆర్ విధానాలు దేవానికి అసవరమని, ఆయన నాయకత్వం కోసం దేశం ఎదురు చూస్తోందని అన్నారు. రెవెన్యూ బిల్లుపై పై హర్షం వ్యక్తం చేస్తూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రైతులు ర్యాలీలు తీస్తున్నారని అన్నారు. రైతులు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ తీస్తున్నారని, ప్రజల్లో ఉన్న స్పందనకు ఇదే నిదర్శనమని అన్నారు. తెలంగాణలో రైతు రాజ్యం దిశగా ప్రభుత్వం ముందుకు పోతున్నదని, రాష్ట్రంలో పల్లెలు పచ్చని పొలాలతో కళకళలాడుతున్నాయన్నారు.

గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చి అభివృద్ధి పథాన నిలుపుతున్న దేవుడు కేసీఆర్ అని కొనియాడారు. నూతన రెవెన్యూ చట్టాన్ని తీసుకొచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ ట్రాక్టర్లతో రైతులు భారీ ర్యాలీ నిర్వహించడం రైతు వైతన్యానికి నిదర్శనమని అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల ఏర్పాటు వంటి అనేక అభివృద్ధి కర్యాక్రమాలు చేపట్టారని చెప్పారు.

హైదరాబాద్‌లో యువకుడి కిడ్నాప్..దారుణ హత్య

మిర్యాలగూడ ప్రణయ్ హత్యను పోలిన పరువుహత్య
హంతకులను దారుణంగా ఎన్‌కౌంటర్ చేయాలన్న యువతి

హైదరాబాద్,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): హైదరాబాద్‌లో దారుణం జరిగింది. మిర్యాలగూడలో ప్రణయ్ పరువు హత్య మరువక ముందే భాగ్యనగరంలో మరో పరువు హత్య కేసు కలకలం సృష్టించింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న యువ జంటపై యువతి తండ్రి దారుణానికి పాల్పడ్డాడు. యువకుడిని కిడ్నాప్ చేయించి అతి కిరాతకంగా హత్య చేయించాడు. ప్రధానంగా యువతి మేనమామ ఇందులో కీలకంగా పాల్గొన్నాడని సమాచారం. అతనే బలవంతంగా ఎత్తుకెళ్లి దారుణంగా హత్య చేశాడని తెలుస్తోంది. చందానగర్‌లో నివాసముంటున్న హేమంత్ అనే యువకుడు ఇదే ప్రాంతానికి చెందిన యువతిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. ప్రేమ వివాహాన్ని ఇష్టపడని యువతి తండ్రి కిరాయి మనుషులతో యువకుడిని కిడ్నాప్ చేయించి దారుణంగా హ్యతచేయించి సంగారెడ్డి సమీపంలో పడవేయించాడు. యువ జంట చందానగర్ నుంచి వచ్చి గచ్చిబౌలి టీఎన్జీఓ కాలనీలో నివాసం ఉంటున్నారు. అయినా వారిని వదలకుండా కిడ్నాప్ చేశారు. చందానగర్‌లో మిస్సింగ్ కేసు, సంగారెడ్డిలో హత్య కేసు నమోదు అయిన్నాయి.కాగా.. కొండాపూర్ మండలం కిష్టాయగూడెం శివాయలోని చెట్ల పొదల్లో హేమంత్ మృతదేహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు పడేసి వెళ్లారు. హేమంత్ హత్యపై సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు.. అర్ధరాత్రి కిష్టాయగూడెం వచ్చి మృతదేహాన్ని హైదరాబాద్‌కు తరలించారు. పోలీసు వాహనాలను చూసి పెట్రోలింగ్ సిబ్బంది కూడా అక్కడికి వెళ్లింది. దీంతో హేమంత్ హత్య జరిగినట్లు సంగారెడ్డి పోలీసులు తెలుసు కున్నారు. కిష్టాయగూడెం శివారులో ఆధారాల సేకరణకు సంగారెడ్డి క్లూస్ టీమ్ వెళ్లింది. నిందితులను గచ్చిబౌలి పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. గురువారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు హేమంత్‌ను కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు. రాత్రివరకు అతడు ఇంటికి రాకపోవడంతో కంగారు పడిన అతడి కుటుంబీకులు గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఉదయం సంగారెడ్డిలో హేమంత్ శవమై కనిపించాడు. కూతురును ప్రేమపెళ్లి చేసుకోవడంతో యువతి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులే హత్య చేయించారని హేమంత్ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. హేమంత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కులాలు వేరు కావడమే హేమంత్ హత్యకు కారణమని యువకుడు హేమంత్ తల్లి ఆరోపించారు. సందీప్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డే తమ కుమారుడిని హత్య చేయించారని ఆమె కన్నీరుమున్నీరయ్యారు. ఎన్నో ఆశలు పెట్టుకొని కుమారుడిని పెంచుకున్నామని ఇంత దారుణానికి ఒడిగడతారని అనుకోలేదని ఆవేదన వ్యక్త చేశారు. పలుమార్లు ఇంటికి సైతం వచ్చి తమను బెదిరించారని, హేళన చేసి మాట్లాడారని ఆరోపించారు. గురువారం సాయంత్రం పదిమంది ఇంట్లోకి వచ్చి జంటను కారులో అపహరించారని తెలిపారు. తాము వారికి దూరంగా ఉన్నామని, తమ కుమారుడిని హత్య చేసి తమకు పుత్రశోకం కలిగించారని వోకతప్పం అయ్యారు. చిన్ననాటి నుంచి హేమంత్ నేను ఒకే ప్రాంతంలో పెరిగాం. ఎనిమిదేండ్ల నుంచి ప్రేమించుకున్నాం. నాలుగు నెలల క్రితం వివాహం చేసుకున్నాం. మా ఇంట్లో వివాహం ఇష్టం లేకపోవడంతో గచ్చిబౌలిలో ఉంటున్నాం. పలుమార్లు బెదిరించడంతో ఇంట్లో నుంచి కూడా బయటకు రావడంలేదు. హేమంత్‌ను నన్ను మా బంధువులే బలవంతంగా లాక్కెళ్లారు. బావ, వదినలు, మావయ్యలే ఈ హత్య చేయించారు. పెళ్లిముందు మా ప్రేమ విషయం తెలిసి 7 నెలలు నన్ను ఇంటికే పరిమితం చేశారు. పెద్దవారు మాట్లాడుతున్నారని అనుకున్నా కానీ ఇంతలో దారుణం చేస్తారని ఊహించలేదని హేమంత్ భార్య అవంతి కంటతడి పెట్టారు. ఇంతదారుణంగా హత్య చేసిన వారిని ఎన్‌కౌంటర్ చేయాలన్నారు. ఇలాంటి ఘటనలు ఇకముందు జరక్కుండా భయపడేలా శిక్షలు పడాలన్నారు.

కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ బిల్లు పూర్తిగా రైతుకు వ్యతిరేకం

-కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ ఆది శ్రీనివాస్

వేములవాడ, సెప్టెంబర్ 25 (నేటినిజం ప్రతినిధి):రైతు ప్రయోజనాలను ఫణంగా పెట్టి కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన వ్యవసాయ బిల్లు పూర్తిగా రైతుకు వ్యతిరేకమని కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ ఆది శ్రీనివాస్ అన్నారు . వేములవాడ పట్టణంలో శు క్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అర్బన్ రూరల్ తా హ సిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసిల్దార్ లు మునిందర్ ,శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు .అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 12రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నప్పటికీ ఫణంగా పెట్టి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో నూతన వ్యవసాయ బిల్లును ఆమోదించు కోవడం సిగ్గుచేటు నిఆయన అన్నారు. రైతులకు నిజంగా మేలు చేయాలని ఉంటే భూముల పరీక్షలు చేయాలి. నాణ్య మైన విత్తనాలు అందజేయాలిని, ఎరువుల ధరలు తగ్గించాలి అలా కాకుండా తన కార్పొరేట్ మిత్రులకు దేశంలోని వ్యవసా యాన్ని అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ బిల్లులు తెచ్చాదని న్నారు లోక్ సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వ్యవసాయ బిల్లు పట్ల నిరసన వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వంలో ని మిత్రపక్షం మైన అకాలీదళ్ పార్టీకి చెందిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీమతి హర్ సిమ్రత్ కౌర్ తన పదవికి రాజీనామా చేశారని ఆయన గుర్తు చేశారు పంజాబ్, హర్యానా లో రైతులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తున్నారు, రైతుల వ్యతిరేక బిల్లును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు క్షేత్ర స్థాయిలో రైతులతో కలిసి ఉద్యమాలు చేస్తాం.రైతుల హక్కులను, ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ చర్యను కాంగ్రెస్ సమర్థించదు ఎట్టి పరిస్థితులలో బీజేపీ రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించి ప్రభుత్వ చర్యలను అడ్డుకుంటాంమ ని అన్నారు 18 రాజకీయ పార్టీల తరుపున కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు గులాంనబీ ఆజాద్ రాష్ట్ర పతిని కలిసి బిల్లుపై సంతకం చేయవద్దని కోరడం జరిగింది

ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు వ్యతిరేక విధానాలను మానుకొని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లులను వెంటనే వెనక్కి తీసుకొని రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరుపున కోరుతున్నాం

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సంగ స్వామి యాదవ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకట సామి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముడికే చంద్రశేఖర్,సాగరం వెంకటస్వామి,చిలుక రమేష్,పిల్లి కనకయ్య, వకులాభారణం శ్రీనివాస్, సోయినేని కరుణాకర్,చిలువేరి శ్రీనివాస్, తంగేళ్ల గణేష్,కనికరపు రాకేష్,కొలకని రాజు,వస్తాద్ కృష్ణ,లింగంపల్లి కిరణ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

సూర్యప్రభ వాహనంపై ఊరేగిన శ్రీవారు

తిరుపతి,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): శ్రీవారి సాలకట్ట బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు శుక్రవారం సూర్యప్రభ వాహనంపై శ్రీవారు ఊరేగారు. సూర్యప్రభా మధ్యస్తుడై దివ్యకిరణ కాంతుల్లో ప్రకాశిస్తూ సూర్యప్రభ వాహనంలో దర్శనమిచ్చారు. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు శ్రీవారి ఆలయంలోని కల్యాణోత్సవ మండపంలో మలయప్పస్వామి వారు శంఖు, చక్రం, గధ, అభయహస్తం ధరించి చతుర్భుజ కేశవమూర్తి అలంకారంలో దర్శనమిచ్చారు. ఉదయం సూర్యనారాయణుడు రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనంపై మలయప్ప స్వామివారు అనుగ్రహిస్తారు. వాహనసేవలో పెద జీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు వైవీ.సుబ్బారెడ్డి, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ధర్మకర్తల మండలి సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి, డా.నిశ్చిత, శివకుమార్, శేఖర్ రెడ్డి, గోవిందహరి, డీపీ అనంత, ఆలయ డిప్యూటీ ఈఈ హరీంద్రనాథ్ పాల్గొన్నారు.

కోపం ఉంటే నన్ను చంపాలి

హేమంత్‌ను చంపే అధికారం తన తండ్రికి ఎక్కడిది
హంతకులను ఎన్‌కౌంటర్ చేస్తే మళ్లీ ఇలాంటి ఘటనలు జరగవు
మారుతీరావుకు పట్టిన గతే మా నాన్నకూ పడుతుంది
అందరినీ జైల్లో పెట్టాల్సిందే: కన్నీరుమున్నీరైన అవంతిక

హైదరాబాద్,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): కులాంతర వివాహం చేసుకున్నందుకు అంతగా తమ బాధగా ఉంటే తనను హత్య చేసిన ఆబాగుండేదని హేమంత్‌ను పెళ్లి చేసుకున్న అవంతకి కన్నీరుమున్నీ రయ్యారు. ఇప్పుడు హేమమంత్ ను చంపి తనను విడోగా మిగిల్చారని అన్నారు. కులాల పేరుతో చంపుతూ ఏం సాధిస్తారని అన్నారు.

తన తల్లిదండ్రులు అమాయకుడైన ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకున్నారని విలపించారు. ఈ సందర్భంగా హేమంత్ భార్య అవంతి మీడియాతో మాట్లాడుతూ.. మా నాన్న పరువును నేను తీసినందుకు.. నన్ను చంపాల్సి ఉంది. హేమంత్‌ను చంపే హక్కు మా నాన్నకు ఎక్కడిది? నాన్న లక్ష్మారెడ్డికి మారుతీరావు గతే పడుతుంది. ప్రణయ్‌ను చంపిన మారుతీరావు ఏమయ్యాడో తెలుసు కదా? నేను హేమంత్ గత ఎనిమిదేండ్ల నుంచి ప్రేమించుకుంటున్నాం. మా ప్రేమ తెలిసి ఏడు నెలల పాటు నన్ను ఇంట్లోనే బంధించారు. మొత్తానికి ఈ ఏడాది జూన్ 10న హేమంత్ నేను ప్రేమ వివాహం చేసుకున్నాం. అంతలోనే ఈ ఘోరం జరిగింది.

హేమంత్‌ను అత్తయ్య, మామయ్యలు బాగా చూసుకుంటారు. నన్ను కూడా ఎంతో ప్రేమగా చూసుకునేవారు. అయితే పెళ్లి అయిన తర్వాత నా పేర ఉన్న ఆస్తులన్నీ నాన్న పేరు మీదనే రాసిచ్చాను. పోలీసుల సమక్షంలో సెటిల్‌మెంట్ చేసుకున్నాం. కానీ ఇలాంటి ఘోరం జరుగుతుందని ఊహించలేదు. హేమంత్‌ను మా మేనమామనే హత్య చేశాడు అని అవంతి పేర్కొన్నారు. ఇకపోతే తమను కిడ్నాప్ చేసినప్పుడు సాయం కోసం గట్టిగా అరిచామని, చాలా మంది ఉన్నా ఎవరూ పట్టించుకోలేదని అవంతి వాపోయింది. వారిచెర నుంచి తాను తప్పించుకుని.. 100 నెంబర్‌కు ఫోన్ చేస్తే పోలీసులు కూడా పట్టించుకోలేదని ఆరోపించింది. ఫోన్ చేసిన అరగంటకు పోలీస్ వ్యాన్ వచ్చిందని వివరించింది.

తన మేనమామ యుగంధర్ రెడ్డే తన భర్తను చంపాడని అవంతి వెల్లడించింది. వివాదాలు వద్దనే తన పేరిట ఉన్న ఆస్తులన్నీ నాన్నకే రాసిచ్చానని అవంతి తెలిపింది. హేమంత్‌కు ఆస్తులు లేవని, అయినా చాలా సంతోషంగా ఉండేవాళ్లం అంటూ హేమంత్‌ను తలుచుకుని అవంతి బోరున విలపించింది.

తమకు ప్రాణహానీ ఉందని పోలీసులకు చెప్పామని, అయినా వారు పట్టించుకోలేదని ఆరోపించింది. తన భర్తను చంపిన వారిని ఎన్‌కౌంటర్ చేసినా తప్పులేదంది. తన భర్తను చంపిన ఘటనలో అమ్మా, నాన్న సహా అందరూ జైలుకెళ్తారని, తనకు న్యాయం చేయాలని అవంతి వేడుకుంది. తమకు ఇష్టం లేకుండా తన కూతురుని పెళ్లి చేసుకున్నాడనే కారణంతో హేమంత్ అనే యువకుడిని అమ్మాయి తండ్రి అత్యంత దారుణంగా చంపించాడు. కుల వివక్ష నేపథ్యంలో జరిగిన ఈ ఉదంతంలో దంపతులైన హేమంత్, అవంతిని ఆమె కుటుంబ సభ్యులు గురువారం సాయంత్రం కిడ్నాప్ చేశారు. ఈ క్రమంలో వారి చెర నుండి అవంతి తప్పించుకోగా, హేమంత్‌ను దుండగులు అత్యంత కిరాతకంగా కొట్టి చంపేశారు.

టిఆర్‌కే ట్రస్ట్ సేవలో... కళాకారులు

- స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు ...

వేములవాడ, సెప్టెంబర్ 25 (నేటినిజం ప్రతినిధి):ప్రజాసేవలో తమ వంతు సేవ చేస్తామని స్వచ్ఛందంగా 40 గ్రామాలకు చెందిన కళాకారులు టి ఆర్ కె ట్రస్టులో వ్యవస్థాపకులు